


Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS

irspublications12@gmail.com

సంపుటి: 01 | అన్నమయ్య జిల్లా | సంచిక : 250 | ఆదివారం 01 మార్చి 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

irculated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


## కాకినాడ ఘటన
# దురదృష్టకరం



- బాణసంచా పేలుడుపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి...
- రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటన
- బాధితుల కుటుంబాలకు అండగా ఉంటామని వెల్లడి
- గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున సాయం ప్రకటన
- బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ జిల్లాలో చోటుచేసుకున్న ఘోర ప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

- మిగతా 2లో..

# ఇరాన్‌పై ఇజ్రాయిల్,అమెరికా దాడి

- తిప్పికొడుతున్న టెహ్రాన్..
యూఎస్ స్థావరాలే లక్ష్యంగా క్షిపణుల ప్రయోగం
-- ఒకవైపు చర్చలంటూనే దాడు లకు దిగిన వైనం
-- ఇజ్రాయిల్-అమెరికా దాడితో దక్షిణ ఇరాన్‌లో 70 మంది మృతి
-- పాఠశాలపై జరిగిన దాడిలో మరో 50 మందికిపైగా బాలికలు మరణం
-- తాజా పరిస్థితులపై రష్యా ఆగ్రహం



దుబాయ్ - సూర్య వాస్తవం

మధ్యప్రాచ్యంలో యుద్ధ వాతావరణం నెలకొన్నది. ఇరాన్‌పై ఇజ్రా యిల్, అమెరికా సేనలు శనివారం పెద్ద ఎత్తున విరుచుకుపడ్డాయి. ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ, ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ నివాసం, నిఘా ప్రధాన కార్యాలయం సహా మొత్తం 30 ప్రాంతాలు లక్ష్యంగా ఈ దాడులు జరిగినట్టు తెలుస్తోంది. దక్షిణ ఇరాన్‌లోని మినాబ్‌లో ఉన్న ప్రాథమిక బాలికల పాఠశాలపై జరిగిన దాడిలో 50 మందికి పైగా విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. ఇక్కడి హార్మోజ్‌గాన్ ప్రావిన్స్‌లో మృతుల సంఖ్య 70కి చేరుకున్నదని అక్కడి అధికారులు చెప్పారు. 90 మందికి పైగా గాయా లయ్యాయని తెలిపారు. అయితే మృతులు, క్షతగాత్రుల సంఖ్యపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ఇటు ఇరాన్ కూడా ఇజ్రాయిల్- అమెరికా సేనలకు దీటుగా బదులిస్తోంది. ఏ మాత్రం వెనక్కి తగ్గకుండా ఎదురు దాడులు చేస్తోంది. 70 ఖండాంతర క్షిపణులను ఇరాన్ ప్రయోగించింది. కువైట్, ఖతార్, యూఏ ఈ, జోర్డాన్ వంటి పది గల్ఫ్ దేశాలలోని ఇజ్రాయిల్, అమెరికా స్థావరాలపై క్షిపణులు ప్రయోగించింది. ఇస్లామిక్ నాయకత్వంపై తిరుగుబాటు చేయాలని, ప్రభుత్వాన్ని హస్త గతం చేసుకోవాలని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇరాన్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఇరాన్ సుప్రీం నేత అయతొల్లా అలీ ఖమేనీ కార్యాలయాలను లక్ష్యంగా చేసుకొని తొలి దాడులు జరిగాయని వార్తలు వచ్చాయి. కెర్మన్‌షా, క్వమ్, ఇస్ఫహాన్, తబ్రిజ్, కరజ్‌లోని సైనిక స్థావరాలు, అలాగే దక్షిణాన ఉన్న కెనరాక్‌లోని నౌకాదళ స్థావరంపై దాడులు జరిగాయి.

- మిగతా 2లో..

## అండగా ఉంటాం...
# ఆందోళన వద్దు

మదీనా ప్రమాద మృతుల కుటుంబాలకు పరిహారం చెక్కుల పంపిణీలో సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్- సూర్య వాస్తవం

బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. 2025 నవంబర్ 17న సౌదీ అరేబియాలోని మదీనాలో జరిగిన బస్సుప్రమాదంలో నగరానికి చెందిన 44 మంది కుటుంబసభ్యులు మరణించిన విషయం తెలిసిందే. మృతుల కుటుంబసభ్యులకు ఒక్కొక్కరికి రూ.5 లక్షలు చొప్పున సీఎం పరిహారం చెక్కులు అందచేశారు. అదే ప్రమాదంలో గాయపడిన మరో వ్యక్తికి రూ.3 లక్షలు పరిహారం అందించారు. శనివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో సీఎం ఈ చెక్కులను బాధిత కుటుంబాలకు

- మిగతా 2లో..

## కాకినాడ జిల్లాలో బాణసంచా
# కర్మాగారంలో భారీ పేలుడు...

- 18 మంది దుర్మరణం
- పేలుడు ధాటికి పొలాల్లోకి ఎగిరిపడ్డ మృతదేహాలు
- ఐదు కిలోమీటర్ల మేర వినిపించిన భారీ శబ్దం
- తీవ్రతకు పక్క గ్రామంలోని స్కూల్ స్లాబ్ కు పగుళ్లు



వేట్లపాలెం - సూర్య వాస్తవం

జిల్లాలో శనివారం మధ్యాహ్నం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. సామర్లకోట మండలం వేట్లపాలెం, జి.మేడపాడు గ్రామాల మధ్య గోదావరి కాలువ పక్కన ఉన్న సూర్యశ్రీ ఫైర్‌వర్క్స్ కేంద్రంలో భారీ విస్ఫోటనం సంభవించింది. ఈ ప్రమాదంలో 18 మంది మరణించడం స్థానికంగా

- మిగతా 2లో..



## మృతుల కుటుంబాలకు
# ప్రభుత్వం అండగా ఉంటుంది

- బాణసంచా విషాదం:
రూ.20 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటన...
- మృతుల కుటుంబాలకు రూ.20 లక్షల ఆర్థిక సాయం
- నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆర్డీఓ డీఎస్పీ సహా నలుగురు అధికారుల సస్పెన్షన్
- బాణసంచా కేంద్రాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరి
- నిబంధనలు ఉల్లంఘించే వారి ఆస్తులు జప్తు చేస్తామని సీఎం హెచ్చరిక
- బాధిత కుటుంబాల పిల్లలకు ఉచిత విద్య ఇళ్లు నిర్మించి ఇస్తామని భరోసా

2లో


సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి


## కాకినాడ జిల్లా బాణాసంచా
# పేలుడు ఘటనపై జగన్ దిగ్భ్రాంతి



- మృతుల కుటుంబాలకు అండగా నిలవాలని ప్రభుత్వానికి సూచన
- గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్

వేట్లపాలెం - సూర్య వాస్తవం

కాకినాడ జిల్లా వేట్లపాలెం బాణాసంచా తయారీ కేంద్రంలో చోటుచేసుకున్న భారీ పేలుడు ఘటనపై వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ స్పందించారు. ఈ ప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా తన విచారాన్ని తెలియజేశారు. ప్రమాదంలో కార్మికులు మృతి చెందడం తనను తీవ్రంగా కలచి వేసిందని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు.



## వేట్లపాలెంలో విస్ఫోటనం
# తీవ్ర దిగ్భ్రాంతికరం

2లో

# కాకినాడ జిల్లాలో బాణసంచా
# కర్మాగారంలో భారీ పేలుడు...

(మొదటి పేజీ తరువాయి)
తీవ్ర విషాదాన్ని నింపింది. మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఒక్కసారిగా పేలుడు సంభవించి మంటలు చెలరేగాయి. ప్రమాద తీవ్రత ఊహించని స్థాయిలో ఉంది. పేలుడు ధాటి ఎంత భయానకంగా ఉందంటే.. అక్కడ పనిచేస్తున్న కార్మికుల మృతదేహాలు తునాతునకలై గాల్లోకి ఎగిరి, పక్కనే ఉన్న పొలాల్లో పడ్డాయి. చెల్లాచెదురుగా పడి ఉన్న శరీర భాగాలు చూసి స్థానికులు దిగ్భ్రాంతికి గురయ్యారు. పేలుడు శబ్దం దాదాపు 5 కిలోమీటర్ల వరకు వినిపించిందని, దట్టమైన పొగలు ఆ ప్రాంతాన్ని కమ్మేశాయని స్థానికులు తెలిపారు. ఈ పేలుడు తీవ్రతకు పక్క గ్రామంలోని ఓ ప్రైవేటు పాఠశాల స్లాబ్ కూడా పగుళ్లు ఇచ్చిందంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది రెండు ఫైర్ ఇంజిన్లతో ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు. తీవ్రంగా గాయపడిన మరో 8 మందిని అంబులెన్సుల్లో సమీప ఆసుపత్రులకు తరలించారు. పోలీసులు, ఇతర అధికారులు ఘటనా స్థలంలో సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. బాణసంచా తయారీలో సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే తరచూ ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని, అమాయక ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## కాకినాడ ఘటన
# దురదృష్టకరం

(మొదటి పేజీ తరువాయి)
తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఓ బాణసంచా తయారీ కర్మాగారంలో ప్రమాదవశాత్తు జరిగిన పేలుడు ఘటనలో ప్రాణనష్టం సంభవించడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను ఎంతగానో కలచివేసిందని పేర్కొన్నారు. ఈ మేరకు ప్రధాని మోదీ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. "కాకినాడ జిల్లాలోని బాణసంచా కర్మాగారంలో ప్రమాదవశాత్తు

## అండగా ఉంటాం...
# ఆందోళన వద్దు

(మొదటి పేజీ తరువాయి)
అందచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశం బయట జరిగే ప్రమాదాలకు ప్రభుత్వాలు పరిహారం చెల్లించవనీ, కానీ బాధితుల కుటుంబాల పరిస్థితి చూసి సహాయం ప్రకటించామని తెలిపారు. పరిహారం అంశాన్ని రాష్ట్ర మంత్రివర్గం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిందని గుర్తుచేశారు. ఇటీవల నాంపల్లిలో జరిగిన అగ్నిప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలను కూడా ఆదుకున్నామని చెప్పారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందనే నమ్మకం కల్గించడం కోసమే ఆయా కుటుంబాలను సెక్రటేరియట్‌కి పిలిచి పరిహారం అందిస్తున్నామని తెలిపారు. ఆనాడు ప్రమాదం గురించి తెలియ గానే సహాయ చర్యల పై కేంద్రంతో తానే స్వయంగా మాట్లాడాననీ, మంత్రి అజారుద్దీన్‌ను మదీనా పంపించి తదుపరి కార్యక్రమాలు నిర్వహించామని గుర్తు చేశారు. 'ఇది మీ ప్రభుత్వం.ఆందోళన వద్దు. మీ కష్టం, ఆనందంలో మీకు తోడు గా ఉంటాం' అని భరోసా ఇచ్చారు. ముస్లిం సోదరులకు రంజాన్ మాసం అత్యం త పవిత్రమైనదనీ, అంతా కలిసి మెలిసి ముందుకు వెళ్దామని చెప్పారు. 2009 నుంచి కొడంగల్‌లో ఏటా ఒక్కో మండలం నుంచి ఒకరి చొప్పున తానే స్వయంగా హాజ్‌కు పంపిస్తున్నానని చెప్పారు. కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎంఓ ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, నాంపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ మాజిద్ హుస్సేన్, హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రో పాషా, తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ వైస్ చైర్మన్ ఫహీమ్ ఖురేషి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఒబేదుల్లా కొత్వాల్ తదితరులు పాల్గొన్నారు.

## వేట్లపాలెంలో విస్ఫోటనం
# తీవ్ర దిగ్భ్రాంతికరం

**- మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపిన పవన్ కల్యాణ్**
**- బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్న ఉప ముఖ్యమంత్రి**
**- పేలుళ్లకు కారణాలపై విచారణ జరుపుతున్నట్లు వెల్లడి**

**అమరావతి – సూర్య వాస్తవం**

కాకినాడ జిల్లాలో బాణసంచా పరిశ్రమలో పేలుడు జరిగి 21 మంది మరణించిన ఘటనపై ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.వేట్లపాలెం వద్ద జరిగిన ఈ పేలుడు ఘటనలో పలువురు మృతి చెందారని తెలిసి ఆవేదనకు గురయ్యానని, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని ఆయన పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఈ దుర్ఘటన గురించి తెలియగానే జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఘటన వివరాలు తెలుసుకున్నట్లు పవన్ కల్యాణ్ వెల్లడించారు. కలెక్టర్, ఎస్పీ ఘటన స్థలంలో ఉండి పరిస్థితిని, సహాయక చర్యలను పర్యవేక్షిస్తూ, క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం కాకినాడకు తరలించే ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. బాణాసంచా తయారీ పరిశ్రమ వద్ద ఇంకా పేలుళ్లు చోటుచేసుకుంటున్నట్టు అధికారులు తెలియజేశారని, పేలుళ్లకు కారణాలపై విచారణ ప్రారంభించినట్లు తెలిపారు. బాణాసంచా పరిశ్రమలపై అధికారులు ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని, భద్రత చర్యలను తనిఖీ చేయాలని జిల్లా అధికారులకు ఆదేశించినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. పరిసర గ్రామాలకు పొగ అలుముకున్న క్రమంలో ఆయా గ్రామాల ప్రజలకి ధైర్యం చెప్పి, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. సహాయక చర్యల పర్యవేక్షణ కోసం, బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పడానికి మంత్రి కందుల దుర్గేశ్, ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌లను ఘటనాస్థలానికి పంపించినట్లు తెలిపారు.

# ఇరాన్‌పై ఇజ్రాయిల్,అమెరికా దాడి

(మొదటి పేజీ తరువాయి)
కుర్దిష్ ప్రాంతంలోని కమ్యరాన్ నగరంలో ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) స్థావరంపై కూడా బాంబు దాడి జరిగింది. దేశంలోని వివిధ ప్రాంతా లలో దాడులు జరుగుతున్నాయని, రాజధాని టెహ్రాన్‌లోని నివాస భవనాలు, దుకాణాల నుంచి దట్టమైన పొగలు వ్యాపించాయని ఇరాన్ మీడియా తెలిపింది.

**సురక్షిత ప్రాంతానికి ఖమేనీ?**

ఇజ్రాయిల్–అమెరికా దాడుల తర్వాత 86 సంవత్సరాల ఖమేనీని ఇరాన్ సేనలు సురక్షిత ప్రాంతానికి తరలించినట్టు తెలుస్తోంది. ఆయన బంకర్‌లోకి వెళ్లినట్టు సమాచారం. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, బఎ?రైన్, కువైట్‌లలో పేలుడు శబ్దాలు వినిపిస్తున్నాయి. సైనిక స్థావరాల సమీపంలో నివసిస్తున్న ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి పోవాలని ఇజ్రాయిల్ రక్షణ దళాలు ఇరాన్ పౌరులకు హెచ్చరికలు జారీ చేశాయి. క్షిపణి లాంఛర్లు సహా వందలాది ఇరాన్ సైనిక లక్ష్యాలపై దాడి చేశామని ఇజ్రాయిల్ సైన్యం చెప్పుకుంది. టెహ్రాన్ సమీపంలోని నర్మక్‌లో ఇరాన్ మాజీ అధ్యక్షుడు మహమూద్ అహ్మదినెజాబ్ నివసిస్తున్న ఇంటి పైనా దాడి జరిగింది. ఖతార్‌లోని అమెరికా వైమానిక స్థావరం వద్ద పేలుడు శబ్దం వినిపించింది. అనేక క్షిపణులను తిప్పికొట్టామని ఖతార్ రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది.

**మీరు మొదలు పెట్టారు.. మేం ముగింపు పలుకుతాం : ఇరాన్**

ఇజ్రాయిల్–అమెరికా దాడులపై ఇరాన్ స్పందించింది. యుద్ధం మీరు మొదలు పెట్టారు.. మేము ముగింపు పలుకుతామంటూ ఒక స్టేట్‌మెంట్ విడుదల చేసింది. డ్రోన్లు, క్షిపణులతో తాము తొలుత ప్రతీకార దాడిని ప్రారంభించామనీ, ఇవి కొనసాగుతాయని ఇరాన్‌కు చెందిన రివల్యూషనరీ గార్డ్ క్రాప్స్ తెలిపింది. దీంతో ఈ పరిస్థితులు ఎక్కడకు దారి తీస్తాయోనన్న భయం మధ్యప్రాచ్యంలో నెలకొంది. ఇటు ఇరాన్‌పై దాడుల తర్వాత ఇజ్రాయిల్ అప్రమత్తమైంది. స్టేట్ ఆఫ్ ఎమర్జెన్సీని ప్రకటించింది. దేశవ్యాప్తంగా సైరన్లు మోగిస్తూ.. దేశ పౌరులను అప్రమత్తం చేసింది. ఇజ్రాయిల్ సైన్యం.. దాడులు జరిగే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ చేసింది. ఇజ్రాయిల్‌లో స్కూళ్లు, కార్యాలయాలు మూసివేశారు. ఇరాన్, ఇజ్రాయిల్ గగనతలం మూసివేశారు.

**ఇరాన్ రక్షణ మంత్రి మృతి!**

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ భీకర దాడుల్లో ఇరాన్ రక్షణ మంత్రి అమీర్ నాసిర్జాదే మృతి చెందినట్టు తెలుస్తోంది. ఇరాన్ గార్డ్స్ కమాండర్ పక్పూర్ కూడా చనిపోయినట్టు సమాచారం. అలాగే ఇరాన్ సైన్యాధి పతి అమీర్ హతామి మరణిం చినట్టు వార్తలు వచ్చాయి. ఈ మేరకు ఇజ్రాయిల్ మీడియా వెల్లడిం చింది. అయితే టెహ్రాన్ మాత్రం ఆ వార్తలను కొట్టి పారేసింది. తమ ఆర్మీ చీఫ్ చనిపోలేదని ప్రకటించింది. దీంతో ఇరాన్ ఆర్మీ చీఫ్ మరణంపై వస్తున్న వార్తలు కలకలం రేపాయి.

**మధ్యప్రాచ్యానికి విమాన సర్వీసులు బంద్**

దాడుల నేపథ్యంలో అన్ని ప్రధాన విమానయాన సంస్థ లు మధ్యప్రాచ్యానికి సర్వీసులను రద్దు చేశాయి. ఇరాన్, ఇజ్రాయిల్‌లతో పాటు యూఏఈ, బహ్రైన్, ఖతార్‌లు తమ గగనతలాలను మూసివేశాయి. కాగా ఒకవైపు చర్చలు జరు గుతుండగానే ఇజ్రాయిల్, అమెరికా సేనలు సంయుక్తంగా దాడులు జరిపాయని ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్ఎన్ఎస్‌సీ) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. వీటిని సమర్థవంతంగా తిప్పికొడతామని తెలిపింది.

**రంగంలోకి సౌదీ అరేబియా**

తాజా దాడుల నేపథ్యంలో సౌదీ అరేబియా కూడా ఇరాన్‌పై యుద్ధానికి సిద్ధమవుతున్నట్లు తెలిసింది. ఈమేర కు యుద్ధానికి సన్నాహాలు మొదలు పెట్టింది. మిత్ర దేశా లను ఏకం చేసేపనిలో సౌదీ క్రౌన్ ప్రిన్స్ మొహమ్మద్ బిన్ సల్మాన్ ఉన్నట్టు సమాచారం. కువైట్ ఎమిర్, ఖతార్ ఎమిర్‌తో ఫోన్లలో చర్చలు జరిపారు. యూఏఈ, బహ్రైన్, ఖతార్, కువైట్, జోర్డాన్‌లకు మద్దతు ఇవ్వడానికి అందుబా టులో ఉన్న అన్ని వనరులనూ మోహరిస్తున్నట్టు తెలుస్తోంది.

**భారతీయులకు ఇండియన్ ఎంబసీ సూచనలు**

కాగా ఇండ్ల నుంచి అనవసరంగా బయటికి రావద్దని, సాధ్యమైనంత వరకూ ఆవాసాలలోనే ఉండాలని, పరిస్థితులను ఎప్పటికప్పుడు గమ నించాలని టెహ్రాన్‌లోని ఇండియన్ ఎంబసీ అక్కడి భారతీయులను కోరింది. అంతేకాదు గల్ఫ్‌లోని భారత రాయబార కార్యాలయాలు అప్రమత్త మయ్యాయి. భారత పౌరులు చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించాయి. స్థానిక అధికారులు ఇచ్చిన సూచనలను పాటించాలని వివరించాయి. యూఏఈ, సౌదీ అరేబియా, జోర్డాన్‌తో పాటు గల్ఫ్ ప్రాంతాల్లోని పలు భారత ఎంబసీలు అడ్వైజరీలు జారీ చేశాయి.

**పాలనను మార్చటం ఎవరివల్లా కాదు : ఇరాన్**

అమెరికా నుంచి హెచ్చరికల నేపథ్యంలో ఇరాన్ స్పందించింది. ఇరాన్‌లో పాలనను మార్చాలని అనుకో వడం ఎవరి వల్ల కూడా కాదని చెప్పింది. అది సాధ్యమ య్యే పనికాదని తెలిపింది. తమను తాము కాపాడుకోగల మని స్పష్టం చేసింది. ఈ విషయంలో ఎవరి సాయమూ తమకు అవసరం లేదని వివరించింది. ఉద్రిక్త పరిస్థితుల ను తగ్గించుకునేందుకు తాము సిద్ధంగా ఉన్నట్టు స్పష్టం చేసింది.

**టెహ్రాన్‌లో యూఎస్‌కు వ్యతిరేకంగా నిరసనలు**

యూఎస్–ఇజ్రాయిల్ దాడులకు వ్యతిరేకంగా ఇరాన్‌లో నిరసనలు ఎగిసిపడ్డాయి. అమెరికాకు వ్యతిరేకం గా పెద్దఎత్తున ఆందోళనలు జరిగాయి. టెహ్రాన్‌లో వేలాది మంది నిరసనకారులు రోడ్ల మీదకు వచ్చారు. దేశ జెండా లను, ఖమేనీ చిత్రపటాలను చేతిలో పట్టుకొని.. యూఎస్ దాడులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ ఆందోళనల్లో మహిళలు, చిన్నారులు కూడా అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**బుర్జ్ ఖలీఫా ఖాళీ**

అమెరికా సైన్యానికి ఆశ్రయ మిస్తున్న గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులు చేస్తోంది. క్షిపణులతో విరుచుకు పడుతోంది. ఈ నేపథ్యంలోనే అత్యంత ఎత్తైన బిల్డింగ్ అయిన దుబాయ్ లోని బుర్జ్ ఖలీఫాను అక్కడి ప్రభుత్వం ఖాళీ చేయించింది. అందులో ఉంటున్నవారిని సురక్షి త ప్రాంతాలకు తరలించింది. దుబాయ్ పై ఇరాన్ మిస్సైల్ దాడి చేసిన నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా బుర్జ్ ఖలీఫాను ఖాళీచేయించారు.

**ప్రపంచ శాంతికి బాధ్యత వహించాలి : యూఎన్‌కు ఇరాన్ లేఖ**

ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యూఎన్ఎస్‌సీ), యూఎన్ సెక్రెటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రస్‌లకు ఇరాన్ ఒక లేఖను సమర్పించింది. ఐక్యరాజ్య సమితి ప్రపంచ శాంతికి బాధ్యత వహించాలని పిలుపునిచ్చింది. అమెరికా, ఇజ్రాయిల్ దురాక్రమణ చర్యలు, చట్ట విరుద్ధమైన బలప్రయోగం, శాంతి ఉల్లంఘనను పరిష్కరించడానికి, జవాబుదారీతనాన్ని నిర్ధారించి తక్షణ చర్యలు తీసుకోవడానికి భద్రతా మండలి సభ్యులందరూ వెంటనే అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేయాలని భద్రతా మండలి సభ్యులకు ఇరాన్ పిలుపునిచ్చింది. ఐక్యరాజ్య సమితి సభ్య దేశాలన్నీ ఈ దురాక్రమణ చర్యలను ఖండించాలని పిలుపునిచ్చింది. ఇటు ఇరాన్ లేఖ, మరోపక్క ఫ్రాన్స్ అభ్యర్థన మేరకు యూఎన్ఎస్‌సీ సమావేశం కానుంది.

**సైనిక చర్యను తక్షణమే ఆపండి : చైనా**

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ జరిపిన సైనిక దాడులపై చైనా తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఉద్రిక్తతలు మరింత గా పెరగకుండా నివారించేందుకు తక్షణ మే సైనిక చర్యను ఆపాలని చైనా విదేశాంగ ప్రతినిధి కోరారు. ఇరాన్ సార్వభౌమత్వాన్ని, ప్రాదేశిక సమగ్రతను, భద్రతను గౌరవించాల్సిన అవసరం ఉన్నదని నొక్కి చెప్పారు. సమస్య పరిష్కారం కోసం చర్చలు, సంప్రదింపులు ప్రారంభించా లని సూచించారు. మధ్యప్రాచ్యంలో శాంతి, సుస్థిరత లను కాపాడాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు.

**మీ దేశాన్ని మీరే పాలించుకోండి : ట్రంప్**

మధ్యప్రాచ్యంలో దాడుల నేపథ్యంలో డోనాల్డ్ ట్రంప్ స్పందించారు. ఈ మేరకు ఒక వీడియోను విడుదల చేశారు. "మీ దేశాన్ని మీరే పాలించుకోండి. అది మీదే. రాబోయే తరాలకు మీరిచ్చే ఏకైక అవకాశం ఇదే" అని ట్రంప్ ఆ వీడియోలో ప్రకటించారు. పెద్ద ఎత్తున పోరాటం జరుగుతోందని ఆయన తెలిపారు. అనేక సంవత్సరాలుగా ఇరాన్ ప్రజలు అమెరికా సాయం కోరుతున్నారని, కానీ దానిని ఎన్నడూ పొందలేకపోయారని అన్నారు. కాగా ఇరాన్‌పై యూఎస్–ఇజ్రాయిల్ చేపట్టిన సంయుక్త దాడులను ట్రంప్ ధ్రువీకరించారు. తాము ఎన్ని హెచ్చరికలు చేసినా ఇరాన్ తన అణుకేంద్రాలను పునర్నిర్మించడానికి.. క్షిపణులను అభివృద్ధి చేయడానికి ప్రయత్నిస్తోందనీ, అందువల్లే ఆ దేశానికి వ్యతిరేకంగా భారీ సైనిక చర్య చేపట్టామని తెలిపారు. ఇక ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాలు కలిగి ఉండకుండా వాటిని పూర్తిగా నాశనం చేస్తున్నామని చెప్పారు. ఇరాన్ అణ్వాయుధ ప్రయత్నాలు మానుకోకపోతే మరిన్ని తీవ్ర పరిణామాలు ఉంటాయని ట్రంప్ హెచ్చరించారు. ఇటీవలి కాలంలో ఇరాన్ వ్యవహారాలలో అమెరికా జోక్యం చేసుకోవడం ఇది రెండోసారి. ఎనిమిది నెలల క్రితం ఇరాన్ అణు స్థావరాలను లక్ష్యంగా చేసుకొని అమెరికా దాడి చేసిన విషయం తెలిసిందే.

## మృతుల కుటుంబాలకు
# ప్రభుత్వం అండగా ఉంటుంది

**- బాణసంచా విషాదం:**
**రూ.20 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటన...**
**- మృతుల కుటుంబాలకు రూ.20 లక్షల ఆర్థిక సాయం**
**- నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆర్డీఓ డీఎస్పీ సహా నలుగురు అధికారుల సస్పెన్షన్**
**- బాణసంచా కేంద్రాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరి**
**- నిబంధనలు ఉల్లంఘించే వారి ఆస్తులు జప్తు చేస్తామని సీఎం హెచ్చరిక**
**- బాధిత కుటుంబాల పిల్లలకు ఉచిత విద్య**

**వేట్లపాలెం – సూర్య వాస్తవం**

కాకినాడలో జరిగిన ఘోర బాణసంచా పేలుడు ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ప్రమాదంలో గాయపడి కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ముఖ్యమంత్రి చంద్రబాబు పరామర్శించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించిన ఆయన, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన సీఎం.. మృతుల కుటుంబాలకు రూ. 20 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నట్లు ప్రకటించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం కూడా తన వంతుగా రూ. 2 లక్షల సాయం అందించిందని తెలిపారు. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 20 మంది మృతి చెందారని, మరో 9 మంది పరిస్థితి విషమంగా ఉందని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల్లో 12 మంది ఎస్సీలు, 9 మంది మహిళలు ఉన్నారని, వీరంతా కేవలం పూట గడవడం కోసం కూలీ పనులకు వెళ్లిన నిరుపేదలని సీఎం గుర్తుచేసుకున్నారు. ఇలాంటి హృదయ విదారక ఘటనలు పునరావృతం కాకూడదని, అమాయకుల ప్రాణాలతో చెలగాటం ఆడేవారిని ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. బాణసంచా కేంద్రాల నిర్వహణలో భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం, అధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తోందని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.

**అధికారులపై అక్కడికక్కడే వేటు**

స్థానిక అధికారుల నిర్లక్ష్యంపై తీవ్రంగా మండిపడ్డ సీఎం చంద్రబాబు.. అక్కడికక్కడే సంచలన నిర్ణయం తీసుకున్నారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన ఆర్డీఓ, డీఎస్పీ, డిస్ట్రిక్ట్ లేబర్ ఆఫీసర్, ఫైర్ ఆఫీసర్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రెస్ మీట్ ద్వారా ప్రకటించారు. విచారణ ఇంకా కొనసాగుతుందని, ఈ ఘటనకు బాధ్యులైన ఇతర అధికారులపైనా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కేవలం అనుమతులు ఇచ్చి చేతులు దులుపుకుంటే సరిపోదని, క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో పర్యవేక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే యజమానులపై ఉక్కుపాదం మోపుతామని సీఎం వార్నింగ్ ఇచ్చారు. కొంతమంది విచ్చలవిడితనానికి అలవాటుపడి ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నారని, అటువంటి వారిని అరెస్ట్ చేయడమే కాకుండా ప్రాసిక్యూషన్ చేస్తామన్నారు. అంతేకాకుండా వారి ఆస్తులను జప్తు చేసి, ఆ డబ్బును బాధితులకు అందజేస్తామని స్పష్టం చేశారు. పేలుడు పదార్థాలు ఉన్నచోట తీసుకోవాల్సిన కనీస జాగ్రత్తలు పాటించలేదని, కేవలం లాభాపేక్షతో మనుషులను నియమించుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంటోందని చంద్రబాబు వివరించారు. చనిపోయిన వారిని తిరిగి తీసుకురాలేమని, కానీ వారి కుటుంబాలు రోడ్డున పడకుండా చూస్తామ న్నారు. బాధితుల పిల్లలకు రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఉచిత విద్యనందిస్తామని, ఇళ్లు లేని వారికి ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇస్తుందని హామీ ఇచ్చారు. తీవ్రంగా గాయపడిన వారికి కూడా ఆర్థిక సాయం, వైద్య సాయం అందిస్తామన్నారు.

రాష్ట్రంలో ఎన్ని బాణసంచా కేంద్రాలు ఉన్నాయో పూర్తి సమాచారం సేకరిస్తామని, ప్రస్తుతం ఉన్న నిబంధనలు, ప్రొసీజర్స్ సరిపోవడం లేదని సీఎం అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా ప్రతి తయారీ కేంద్రంలోనూ సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి, వాటిని కంట్రోల్ రూములకు అనుసంధానిస్తామన్నారు. అనుమతుల ప్రక్రియను మరింత కఠినతరం చేస్తామని, ప్రజల భద్రతే తమకు ముఖ్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ప్రార్థించారు.


# సంపాదకీయం

## ప్రపంచాన్ని కుదిపేస్తున్న ఎప్‌స్టీన్ ఫైల్స్




జెఫ్రీ ఎప్‌స్టీన్ ఫైల్స్‌తో ప్రపంచ వ్యాప్తంగా వ్యాపారులు, రాజకీయ నాయకులు, దేశాల అధ్యక్షులు, కంపెనీల అధినేతలు వణికిపోతున్నారు. ఎప్‌స్టీన్ కేసు మళ్లీ ప్రపంచాన్ని కుదిపేస్తోంది. గతంలోనే అంతర్జాతీయంగా పెద్ద చర్చకు దారితీసిన ఈ వ్యవహారం.. ఇప్పుడు కొత్తగా వెలుగులోకి వస్తున్న ఫైల్స్‌తో మరోసారి ప్రభావం చూపుతోంది. ప్రముఖ వ్యాపార, విద్యా, రాజకీయ రంగాలకు చెందిన వ్యక్తుల పేర్లు బయటకు రావడం, ఆ తర్వాత రాజీనామాల పరంపర మొదలవడం.. ఇది సాధారణ పరిణామం కాదు. ప్రపంచ స్థాయి సంస్థల విశ్వసనీయత, నైతిక ప్రమాణాలపై గంభీరమైన ప్రశ్నలను లేవనెత్తే పరిణామంగా ఇది మారింది. ఈ సందర్భంలో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యూ ఈ ఎఫ్) సీఈవో బోర్జ్ బ్రెండే రాజీనామా అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రపంచ ఆర్థిక విధానాలను ప్రభావితం చేసే ప్రముఖ వేదికకు నాయకత్వం వహిస్తున్న వ్యక్తి.. ఇలాంటి ఆరోపణల నడుమ తప్పుకోవడం సంస్థపై నేరుగా ప్రభావం చూపే అంశం. అమెరికా న్యాయ శాఖ విడుదల చేసిన ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో బ్రెండే పేరు ప్రస్తావించబడడం.. ఆయన ఎప్‌స్టీన్‌తో భేటీ అయినట్లు ఆధారాలు బయటపడడం ఈ పరిణామానికి కారణమయ్యాయి. దర్యాప్తు కొన సాగుతున్న సమయంలోనే ఆయన రాజీనామా చేయడం.. నైతిక బాధ్యతగా భావించ వచ్చు. అయితే తన రాజీనామా లేఖలో ఈ అంశాన్ని నేరుగా ప్రస్తావించకపోవడం సందేహాలకు తావిస్తోంది. ఇది కేవలం ఒక వ్యక్తి రాజీనామా కథ కాదు. హార్వర్డ్ మాజీ అధ్యక్షుడు లారెన్స్ సమ్మర్స్, నోబెల్ గ్రహీత రిచర్డ్ ఆక్సెల్, గోల్డ్‌మన్ శాక్స్ లీగల్ ఆఫీసర్ క్యాథీ రూమ్లెర్, హయత్ హోటల్స్ వారసుడు థామస్ ప్రిట్జ్కర్, డీపీ వరల్డ్ చైర్మన్ సుల్తాన్ అహ్మద్ , నార్వే అంబాసిడర్ మోనా వంటి ప్రముఖులు కూడా ఈ వివాదంతో తమ పదవులను వదులుకోవడం.. ఈ వ్యవహారం ఎంత విస్తృతంగా ఉందో తెలియజేస్తోంది. వ్యాపార దిగ్గజాలు, విద్యావేత్తలు, ప్రభుత్వ అధికారుల వరకు విస్తరించిన ఈ సంబంధాల నెట్‌వర్క్, అంతర్జాతీయ స్థాయిలో ఆందోళనకు కారణమవుతోంద ఈ పరిణామాల వల్ల ప్రధానంగా మూడు అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. మొదటిది ప్రపంచ ఎలైట్ వర్గాల మధ్య ఉన్న సంబంధాల స్వభావం. రెండవది నైతిక బాధ్యత అనే అంశం. మూడవది సంస్థల పారదర్శకతపై ఉన్న నమ్మకం. ఎవరైనా చట్టపరంగా తప్పు చేశారనే విషయం నిరూపించ బడకపోయినా.. ప్రజా విశ్వాసాన్ని కాపాడుకోవడానికి నాయకులు రాజీనామా చేయాల్సిన పరిస్థితి రావడం.. నేటి ప్రపంచంలో నైతిక ప్రమాణాలు ఎంత కీలకమో చూపిస్తోంది. ప్రత్యేకంగా వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వంటి సంస్థల విషయంలో ఈ అంశం మరింత ప్రాముఖ్యం సంతరించుకుంటుంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపే నిర్ణయాలు తీసుకునే వేదికగా ఉన్న ఈ సంస్థపై ప్రజలకు నమ్మకం ఉండాలి. అందుకే ఏ చిన్న వివాదం కూడా పెద్ద ప్రభావం చూపే అవకాశం ఉంది. బ్రెండే స్థానంలో తాత్కాలికంగా అలోయిస్ జ్వింగి బాధ్యతలు చేపట్టడం, సంస్థ కొనసాగింపుకు అవసరమైన చర్యగా కనిపిస్తున్నా, దీర్ఘకాలికంగా సంస్థ ప్రతిష్టను పునరుద్ధరించడం పెద్ద సవాలుగా మారింది. అదే సమయంలో ఈ ఫైల్స్ విడుదలలో పారదర్శకత ఎంత వరకు ఉందనే ప్రశ్న కూడా లేవనెత్తబడుతోంది. దర్యాప్తు వివరాలు పూర్తిగా బయటకు రాకపోవడం.. సమాచారం గోప్యంగా ఉంచడం ఇవి మరోవైపు అనుమానాలను పెంచే అంశాలు. ప్రజలకు పూర్తి నిజాలు తెలియజేయకపోతే, ఊహాగానాలు మరింత పెరిగే ప్రమాదం ఉంది. మొత్తం మీద ఎప్‌స్టీన్ ఫైల్స్ వ్యవహారం ఒక వ్యక్తి లేదా కొన్ని రాజీనామాలకే పరిమితం కాదు. ఇది ప్రపంచ ఎలైట్ వ్యవస్థలో ఉన్న బలహీనతలను బహిర్గతం చేస్తున్న సంఘటనగా చూడాలి. సంస్థల విశ్వసనీయత, నాయకుల నైతిక బాధ్యత, పారదర్శకత ఈ మూడు అంశాలు భవిష్యత్తులో మరింత కఠినంగా పరీక్షించబడే అవకాశం ఉంది. ఈ పరిణామాలు గ్లోబల్ స్థాయిలో పరిపాలనా విధానాలపై, నాయకత్వ ప్రమాణాలపై కొత్త చర్చలకు దారి తీస్తున్నాయి.ఎప్పుడు ఎవరి బాగోతం బయట పడుతుందో అర్థం కాని పరిస్థితి. ఇప్పటికే మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్ ఇప్పటికే తప్పు అంగీకరించాడు. ఇక డొనాల్డ్ ట్రంప్ కూడా ఇందులో ఉన్నాడు. అయితే తాజాగా బయటపడిన ఈ ఫైల్స్ కారణంగా పలు కంపెనీల దిగ్గజాలు కూడా ఉన్నారు. వీరు రాజీనామా బాట పడుతున్నారు. తాజాగా వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) సీఈవో బోర్జ్ బ్రెండే తన పదవికి రాజీనామా చేశారు, దవోస్ సమ్మిట్‌ల సంస్థకు ఇది భారీ దెబ్బ. హార్వర్డ్ యూనివర్సిటీ మాజీ అధ్యక్షుడు లారెన్స్ సమ్మర్స్, నోబెల్ బహుమతి విజేత రిచర్డ్ ఆక్సెల్ కూడా బాధ్యతల నుంచి వైదొలిగారు. ఈ ముగ్గురూ ఎప్‌స్టీన్ ఈవెంట్స్‌లో పాల్గొన్నట్లు ఆరోపణలు ఉన్నాయి.వాల్ స్ట్రీట్ జెయింట్ గోల్డ్‌మన్ సాక్స్‌లో చట్టపరమైన విభాగం హెడ్ క్యాథీ రూమ్లెర్, హయాత్ హోటల్స్ వారసుడు థామస్ ప్రిట్జ్కర్ తమ స్థానాలు వదులుకున్నారు. గ్లోబల్ పోర్ట్ ఆపరేటర్ డీపీ వరల్డ్ చైర్మన్ సుల్తాన్ అహ్మద్ బిన్ సులాయెం, నార్వే అంబాసిడర్ మోనా జుహానీ కూడా రాజీనామా చేశారు. ఈ లిస్ట్ రోజుకొకకొనసాగుతోంది, ఫైనాన్షియల్ మార్కెట్లలో అనిశ్చితి పెరుగుతోంది.ఎప్‌స్టీన్ డాక్యుమెంట్స్‌లో 170+ ప్రముఖుల పేర్లు వచ్చాయి. ఇందులో పాలిటీషియన్లు, బిజినెస్ టైకూన్లు, సైంటిస్టులు ఉన్నారు. ఈ ఆరోపణలు సెక్సువల్ ట్రాఫికింగ్, ఇన్‌ఫ్లుయెన్స్ ఫెడ్లింగ్‌కు సంబంధించినవి. ఫైనల్ కోర్ట్ ఆర్డర్‌తో ఈ ఫైల్స్ పబ్లిక్ డొమైన్‌లోకి వచ్చాయి, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఈ రాజీనామాలు ఎంటమనీనీ ఉద్యమం తర్వాత ఎలైట్ అకౌంటబిలిటీకి కొత్త ఎపాక్‌ను ప్రారంభిస్తున్నాయి. డబ్ల్యూఈఎఫ్ విశ్వసనీయత క్షీణించడంతో గ్లోబల్ పాలసీ చర్చలు ప్రభావితమవుతాయి. హార్వర్డ్‌లో నాయకత్వ షేకప్ విద్యా రంగంలో పరిణామాలకు దారితీస్తుంది. ఫైనాన్షియల్ రంగంలో గోల్డ్‌మన్ సాక్స్ షేర్లు 5 శాతం పడిపోయాయి, మార్కెట్ అనిశ్చితి పెరిగింది.

# ఏపీలో మత రాజకీయాలు




**కాకినాడ - సూర్య వాస్తవం**

రాజకీయాల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా మతపరమైన అంశాలు చర్చకు వస్తున్నాయి. అభివృద్ధి, సంక్షేమం చుట్టూ తిరిగే రాజకీయాలు ఇప్పుడు విశ్వాసాలు, సంప్రదాయాల వైపు వెళ్తున్నాయి. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేనాని పవన్ కల్యాణ్ అనుసరిస్తున్న ప్రస్తుత వ్యూహాలపై రాజకీయ వర్గాల్లో ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. ఎందుకంటే గతంలో వీరి పాలసీ ఇలా ?ండేది కాదు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి అన్ని వర్గాలను సమదృష్టితో చూసే లౌకిక విధానాన్నే అనుసరించింది. గతంలో బీజేపీతో పొత్తులో ఉన్న సమయంలో కూడా చంద్రబాబు నాయుడు మతపరమైన వివాదాలకు దూరంగా ఉండేవారు. అయితే ఇటీవలి కాలంలో ఆయన తీరులో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ముఖ్యంగా తిరుమల లడ్డూ వివాదం, ఆలయాల నిర్వహణ వంటి అంశాల్లో ఆయన తీసుకుంటున్న స్టాండ్ కమ్యూనల్ పాలిటిక్స్ కు దారితీస్తోందని ప్రత్యర్థులు విమర్శిస్తున్నారు. పవన్ కల్యాణ్ సైతం సనాతన ధర్మ పరిరక్షణ పేరుతో చేస్తున్న వ్యాఖ్యానాలు ఈ విమర్శలకు మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. మెజారిటీ వర్గమైన హిందువుల ఓట్లను ఏకీకృతం చేయడమే లక్ష్యంగా వీరు అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది.తమపై వస్తున్న మత రాజకీయాల విమర్శలను కూటమి నేతలు ఖండిస్తున్నారు. తాము ఏ మతానికి లేదా వర్గానికి వ్యతిరేకం కాదని, కేవలం హిందూ మత విశ్వాసాలను దెబ్బతీసే వ్యక్తులను, వ్యవస్థలను మాత్రమే ప్రశ్నిస్తున్నామని వారు వాదిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో హిందూ దేవాలయాల పై జరిగిన దాడులు, అపచారాల విషయంలో జగన్మోహన్ రెడ్డి మౌనం వహించడమే తమ ఆగ్రహానికి కారణమని వారు చెబుతున్నారు. భక్తి భావం ఉన్న ఏ వ్యక్తికైనా తమ మతాచారాలు కలుషితం అవుతుంటే స్పందించే హక్కు ఉంటుందని, దీనిని రాజకీయంగా చూడటం సరికాదని వారు అభిప్రాయపడుతున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో క్రైస్తవ సామాజిక వర్గం మొదటి నుండి వైఎస్ కుటుంబానికి వెన్నుదన్నుగా నిలుస్తోంది. జగన్మోహన్ రెడ్డి తన వ్యక్తిగత విశ్వాసాల కారణంగా ఆ వర్గంలో బలమైన పట్టు సాధించారు.

ప్రస్తుతం కూటమి నేతలు చేస్తున్న వ్యాఖ్యానాలు జగన్ ను వ్యక్తిగతంగా టార్గెట్ చేసేలా ఉండటంతో, అది తమ మతంపై దాడిగా క్రైస్తవ వర్గాలు భావించే ప్రమాదం ఉంది. చంద్రబాబు నాయుడు ఏ మతాన్నీ విమర్శించకపోయినా, ఆయన వేస్తున్న నిందలు జగన్ క్రైస్తవ మూలాలను తట్టిలేపేలా ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. దీనివల్ల ఆ ఓటు బ్యాంకు మరింత గట్టిగా జగన్ వైపునకు మళ్లే అవకాశం ఉంది. క్రైస్తవ ఓటు బ్యాంకును పూర్తిగా జగన్ కు వదిలేయడం చంద్రబాబుకు ఇష్టం లేదు. గతంలో ఆయన హయాంలో కూడా క్రైస్తవులకు అనేక సంక్షేమ పథకాలు అందించారు. కానీ ఇప్పుడు హిందూత్వ ఎజెండాను బలంగా వినిపించడం వల్ల ఆ వర్గంలో అభద్రతా భావం ఏర్పడే అవకాశం ఉంది. దీనిని అధిగమించడానికి కూటమి నేతలు జాగ్రత్తగా అడుగులు వేయాల్సి ఉంటుంది. జగన్ ను కేవలం ఒక రాజకీయ నాయకుడిగా కాకుండా మతపరమైన కోణంలో చూపిస్తే, అది ఇతర మైనార్టీ వర్గాలను కూడా దూరం చేసే ప్రమాదం పొంచి ఉంది.

అందుకే తాము చేస్తున్న పోరాటం కేవలం ధర్మ పరిరక్షణ కోసమే తప్ప మరే ఇతర మతాన్ని కించపరచడానికి కాదని వారు పదేపదే చెబుతున్నారు. సంక్షేమ పథకాల లబ్ధి పొందుతున్న క్రైస్తవ, మైనార్టీ వర్గాలు చంద్రబాబు మాటలకు ప్రభావితం అవుతారా లేదా జగన్ వైపే నిలబడతారా అనేది తేలాల్సి ఉంది. ఇప్పటి వరకూ జరిగిన పరిణామాలు చూస్తే.. ఏపీ రాజకీయాల్లో కొత్త దారిలో అదే మత దారిలో వెళు_న్నాయని క్లారిటీ వస్తుంది.

# మండలిలో మంటలు




**విజయవాడ - సూర్య వాస్తవం**

ఏపీలో మండలి సమావేశాలు ఇంట్రెస్టింగ్‌గా నడుస్తున్నాయి. గతంలో వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు అయినా.. ఇప్పు డు కూటమి పవర్‌లో ఉండగా.. మండలిలో మాత్రమే చర్చ జరుగుతుండటం ఆసక్తికరంగా మారింది. 2020లో మండలిలో టీడీపీ బలంగా ఉండేది. అప్పుడు అసెంబ్లీలో వైసీపీకి 151 సీట్లు ఉండటంతో వార్ వన్ సైడ్ అన్నట్లుగా సమావేశాలు నడిచాయి. టీడీపీ సభకు వెళ్లినా గొడవ జరగడం, వాకౌట్‌లు అంటూ నిరసన వ్యక్తం చేయడం నడిచేవి. దీంతో సంఖ్యాపరంగా అప్పుడు వైసీపీ అసెంబ్లీలో బలంగా ఉండటంతో వారిదే అప్పర్ హ్యాండ్‌గా ఉండేది.అదే సమయంలో మండలిలో మాత్రం అప్పుడు టీడీపీ బలంగా ఉంటూ పోరాడుతూ వచ్చింది. అప్పుడు టీడీపీకి మండలిలో ఎమ్మెల్సీల బలం ఉండటంతో పాటు ఛైర్మన్ కూడా ఆ పార్టీ నియమించిన వ్యక్తి ఉండటంతో.. పెద్దల సభలో వైసీపీ దూకుడును అడ్డుకోగలిగింది. అమరావతి బిల్లును వైసీపీ ప్రభుత్వం అసెంబ్లీలో పాస్ చేసినా..మండలికి వచ్చేసరికి టీడీపీ బ్రేకులు వేయడంతో ఆగిపోయింది. దీంతో ఒకానొక సమయంలో అప్పటి వైసీపీ సర్కార్ మండలిని రద్దు చేసే ఆలోచన కూడా చేసింది.ఇప్పుడు సీన్ మారింది. సీట్లు కూడా మారాయి. విపక్షంలో ఉన్న వైసీపీ అసెంబ్లీకి వెళ్లడం లేదు. మండలిలో మాత్రం తమకున్న బలంతో స్ట్రాంగ్ వాయిస్ వినిపించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో అసెంబ్లీలో 164 సీట్లతో బలంగా ఉన్న కూటమి అక్కడ తమ వాయిస్‌ను వినిపిస్తూ, వైసీపీ తప్పులను ఎత్తిచూపుతోంది. మండలిలో వైసీపీ బలంగా ఉండటంతో..కూటమి సర్కార్ ఏం చేసినా అడ్డుకుంటుండంతో కూటమికి అక్కడ సవాల్‌గా మారింది. కల్తీ నెయ్యిపై చర్చ సందర్భంగా..రచ్చ రచ్చ అయింది. కల్తీ నెయ్యి అంశంపై షార్ట్ డిస్కషన్‌కు ఛైర్మన్ మోషేన్ రాజు అనుమతించారు. వైసీపీ సభ్యుడు పి.చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడేందుకు అవకాశమిచ్చారు. అయితే స్వల్పకాలిక చర్చ కోసం వైసీపీ నోటీసు ఇవ్వకపోయినా..ఆ పార్టీ సభ్యుడికి మాట్లాడే అవకాశమిచ్చారంటూ టీడీపీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిందిసేమ్‌టైమ్ దేవాదాయ శాఖమంత్రి ఆనం రామనారాయణరెడ్డి కల్తీ నెయ్యి అంశంపై ప్రకటన చేసేందుకు లేచి నిలబడ్డారు. అయినా మండలి ఛైర్మన్..వైసీపీ సభ్యుడికే లఘు చర్చను ప్రారంభించే అవకాశం ఇచ్చారంటూ టీడీపీ మరోసారి అబ్జక్షన్స్ వ్యక్తం చేసింది. ఈ సమయంలో మంత్రి పయ్యావుల కేశవ్, మండలి ఛైర్మన్ మోషేన్ రాజు మధ్య తీవ్ర వాదనలు జరిగాయి. వైసీపీ ఇవ్వని నోటీసును ఇచ్చినట్లుగా భావించి లఘు చర్చకు అనుమతించడమే కాకుండా, ప్రభుత్వం తరఫున ప్రకటనకు నిరాకరించడం సరైంది కాదంటూ..టీడీపీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ వాదోపవాదాలు, అధికార-విపక్ష సభ్యుల ఆందోళనలతో మండలిలో గందరగోళం ఏర్పడింది. చర్చ జరగకుండానే సభ వాయిదా పడింది.అయితే ఇప్పుడు మండలిలో వైసీపీకి మెజార్టీ ఉంది. పైగా మండలి ఛైర్మన్ మోషేన్ రాజు కూడా వైసీపీ హయాంలో నియమించబడ్డారు. దీంతో పెద్దల సభలో ఆ పార్టీ అప్పర్ హ్యాండ్ సాధించే ప్రయత్నం చేస్తుందన్న చర్చ జరుగుతోంది. ఈ క్రమంలోనే షార్ట్ డిస్కషన్‌పై నిబంధనలు పక్కన పెట్టి మండలి ఛైర్మన్ వ్యవహరించారని టీడీపీ ఆరోపిస్తుంది. మోషేన్ రాజు మాత్రం..అధికార పక్షం అలిగేషన్స్‌ను తప్పుబడుతున్నారు.

నోటీస్ విషయంలో పక్కదారి పట్టించేలా మాట్లాడటం సరికాదంటున్నారు. దీంతో మండలిలో కూటమి వర్సెస్ వైసీపీ ఫైట్ ఆసక్తికరంగా మారింది.మరోవైపు మండలిలో అప్పర్ హ్యాండ్ సాధించేందుకు కూటమి ప్లాన్స్ చేస్తుంది. ఇప్పటికే ఆరుగురు వైసీపీ ఎమ్మెల్సీలు కూటమి పార్టీల్లో చేరారు. ఇందులో ఐదుగురు రాజీనామా చేయగా..స్పీకర్ వారికి నోటీసులు ఇచ్చి వివరణ తీసుకుంటున్నారు. ఈ ఐదుగురి రాజీనామాలను మండలి ఛైర్మన్ ఆమోదిస్తే..ఆ సీట్లు కూటమి ఖాతాలోకి వెళ్లనున్నాయి. అప్పుడు మండలిలో కూటమి బలం పెరగనుంది. తర్వాత మరికొంతమంది వైసీపీ ఎమ్మెల్సీలను కూడా ఫ్యాన్ స్విచ్ఛాఫ్ చేసి కూటమి గూటికి చేరేందుకు రెడీగా ఉన్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. సేమ్‌టైమ్ కొందరు ఎమ్మెల్సీల పదవీకాలం కూడా ముగియనుంది. ఈ సీట్లు కూడా కూటమినే కైవసం చేసుకోనుంది. ఏదైనా మండలిలో జరుగుతున్న ఫైట్..పొలిటికల్ హాట్ టాపిక్‌గా..పబ్లిక్ అటెన్షన్‌ను గ్రాబ్ చేసేలా ఉందనడంలో డౌటే లేదు.

## విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం వైపు దృష్టిని సారించాలి



**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం :** మండల కేంద్రంలోని గ్లోబల్ పబ్లిక్ స్కూల్ నందు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రముఖ్య శాస్త్రవేత్త సీవీ రామన్ చిత్రపటానికి కరస్పాండెంట్ దాక్షాయని పూలమాల వేసి నివాళి అర్పించారు.పాఠశాలలో సైన్స్ ఫెయిర్ నిర్వహించి విద్యార్థులకు సైన్స్ గొప్పతనాన్ని వివరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ దాక్షాయని మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం వైపు దృష్టిని సారించాలని సూచించారు. సమాజంలో వస్తున్న ఆధునిక , సాంకేతిక మార్పులకు అనుగుణంగా ఎప్పటికప్పుడూ విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలని, మూఢ నమ్మకాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. 1928లో భారత భౌతిక శాస్త్రవేత్త సర్ సీవీ రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణకు గుర్తుగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు.

అనంతరం విద్యార్థులకు సైన్స్ సంబంధిత అంశాల పై పోటీలను నిర్వహించి బహుమతులను అందచేశారు.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



# నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలుగా ఎదగాలి

**- సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో పాల్గొన్న 100 మంది విద్యార్థులు**



**పులివెందుల – సూర్య వాస్తవం :** నేటి సమాజంలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు, రేపటి భావితరానికి గొప్ప విజ్ఞానాన్ని సంపాదించి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఎంఈఓ 1 చంద్రశేఖర రావు, రామానాయుడులు అన్నారు. శనివారం అంతర్జాతీయ జాతీయ సైన్స్ డే వేడుకలు మిట్ట మల్లేశ్వర స్కూల్ (వంక బడి)లో సైన్స్ ఫేర్ ప్రోగ్రామ్ను వారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణీతలుగా పీహెచ్ హెచ్ఎం హేమ దేవి, వరలక్ష్మి ఏవో లు షేక్ మహమ్మద్ హాసిఫ్, లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో 100 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని వారి ప్రతిభను వెలికి దిశారు. ఈ సందర్భంగా ఎంఈఓ లు మాట్లాడుతూ, విద్యార్థినీ విద్యార్థులు వారి వారి తెలివితేటలను ఉపయోగించి అనేక పరికరాలను తయారు చేయడం గొప్ప విశేషం అన్నారు. బొగ్గుతో థర్మల్ ప్రాజెక్టులో విద్యుత్ ఏ విధంగా ఉత్పత్తి అవుతుందోనమూనాను తయారుచేసి విద్యార్థుల తెలివితేటలు అమోహమన్నారు. ఇలాంటి కార్యక్రమాలలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొంటే మానసిక ఉల్లాసమే కాకుండా సైన్స్ పట్ల మక్కువ, అంతరిక్ష యానంలో జరిగే వివిధ రకాల పరిశోధనలపై అవగాహన కలిగి జ్ఞానాన్ని పెంపొందించు కోవచ్చు అన్నారు. రానున్న భావి తరాలవారికి స్ఫూర్తినిచ్చేవారిగా ఉండాలని వారన్నారు. అనంతరం న్యాయనిర్ణేతలు విద్యార్థినీ, విద్యార్థులు తయారు చేసిన నమూనా పరికరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ రవికుమార్, సీకే వెంకట్ నాథ్ రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన కేఫ్‌ను ప్రారంభించిన వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల– సూర్య వాస్తవం :** పులివెందుల పట్టణంలోని గోపి విహార్ వీధిలో నూతనంగా కలందర్ ఏర్పాటు చేసిన గూగుడుకు కుళ్లాయి స్వామి టీ కేఫ్‌ను శనివారం మున్సిపల్ వైకాపా ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ చైర్మన్ చిన్నప్ప, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లె కిషోర్‌లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మన కేఫ్‌కు వచ్చే కస్టమర్లు మనకు దేవునితో సమానమని, వచ్చేవారిని మర్యాదపూర్వకంగా పలకరిస్తూ వ్యాపార సముదాయాలను నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కో–ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి, రాష్ట్ర సోషల్ మీడియా జాయిన్ సెక్రటరీ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా భద్రతపై - మహిళా చట్టాలపై అవగాహన

**- లింగాల పోలీస్ స్టేషన్ పరిధిలో కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్**

**- ఎలాంటి పత్రాలు లేని మోటార్ బైక్ స్వాధీనం**



**లింగాల – సూర్య వాస్తవం :** కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఉత్తర్వుల మేరకు కడప ఎస్డిపిఓ మురళి పర్యవేక్షణలో లింగాల పరిధిలోని, పెద్దకూడాల గ్రామంలో తెల్లవారుజామున కార్డెన్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం పులివెందుల రూరల్ సి.ఐ శాంతిలాల్, లింగాల ఎస్. ఐ జగదీశ్వర రెడ్డి, పులివెందుల సబడివిజన్ ఎస్ఐలు, సిబ్బందితో కార్డెన్ సెర్చ్ నిర్వహించి గ్రామంలోని ఎలాంటి పత్రాలు లేని ఒక మోటార్ బైక్ ను స్వాధీనపరుచుకున్నారు. అనంతరం పోలీస్ అధికారులు మాట్లాడుతూ గ్రామస్తులకు కాలనీ వాసులకు సైబర్ నేరాల బారిన పడకుండా, మహిళా భద్రతపై, మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. కాలనీ లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కాలనీ వాసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దర్జీ ఉంటేనే దర్జా

**- బట్టలు అందంగా మలచి మన అందాన్ని పెంచేవాడు దర్జీ**

**- ఆత్మగౌరామాన్ని కాపాడే దర్జీ**

**చైర్మన్, మాజీ డైరెక్టర్**

**పులివెందుల – సూర్య వాస్తవం :** దర్జీ ఉంటేనే దర్జాని మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, రాష్ట్ర వాల్మీకి సంఘ మాజీ డైరెక్టర్ అంబక పల్లె నారాయణస్వామి, మాజీ చైర్మన్ రసూల్ లు అన్నారు. శనివారం పాల్ రెడ్డి ఫంక్షన్ హాల్ సమీపంలో ఉన్న ఉమంతి టైలర్ షాపులో ప్రోప్రేటర్ నాగిరెడ్డి ఏర్పాటుచేసిన టైలర్స్ దినోత్సవం కేకును ముఖ్య అతిథిగా హాజరైన చైర్మన్ వరప్రసాద్, మాజీ డైరెక్టర్ అంబకపల్లె నారాయణస్వామి, మాజీ చైర్మన్ రసూల్, పట్టణ ఉపాధ్యక్షులు పార్నపల్లి కిషోర్ లు కట్ చేసి టైలర్ లకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ డైరెక్టర్ అంబక పల్లె నారాయణస్వామి మాట్లాడుతూ నేను ఒక టైలర్ కుటుంబంలో నుంచే వచ్చాననిఆయన అన్నారు. లోమడ నారాయణస్వామి 9 మంది సంతానం ఉన్నప్పటికీ వారిని టైలరింగ్ చేసే పెంచి పోషించారన్నారు. దర్జీ ఉంటేనే ఎవరైనా దర్జాగా బతకచని ఆయన అన్నారు. అనంతరం మాజీ చైర్మన్ రసూల్ మాట్లాడుతూసాధారణ మానవుని నుంచి రాజకీయ నాయకుడు వరకు దర్జీ వారికి



కొలతలు తీసుకుని వారికి నచ్చిన రీతిలో బట్టలు కుట్టి ఇస్తారు అన్నారు. పూర్వము ధర్జీలు సూది దారంతో చొక్కాలు కుట్టే వారిని, కాలక్రమమైన టెక్నాలజీ పెరగడంతో ఇప్పుడు రకరకాల మిషన్లు వచ్చాయన్నారు.



అనంతరం చైర్మన్ వరప్రసాద్ మాట్లాడుతూ బట్టలను అందంగా మలచి మన అందాన్ని పెంచేవాడు ఆత్మగౌరవాన్ని కాపాడే వాడే దర్జీ అన్నారు. 1986లో విలియమ్స్ హౌ 11 నెలల పాటు ఎంతో శ్రమించి కష్టపడి ఫిబ్రవరి 28న కుట్టు మిషన్ కనిపెట్టడం జరిగిందన్నారు. అప్పటినుండి ఈ కుట్టు మిషన్లు విని యోగంలోకి వచ్చాయన్నారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న దర్జీలు దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనవాయితీగా వచ్చింద న్నారు. కాలక్రమమైన టెక్నాలజీ పెరగడంతోగుండీలు , కాజాలు వేసేందుకు కూడా మిషన్లు వచ్చాయన్నారు. పూర్వం పెద్దలు గంటల తరబడి కాజాల, గుండీలు సూదితో వేసేవా రన్నారు. ప్రభుత్వం దర్జీలను ఆదు కోవాలని ఆయన అన్నారు. అంతకు ముందుగా విలియమ్స్ హౌ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో రిషికేశవరెడ్డి, టైలర్ల సంఘ అధ్యక్షుడు బాదుల్లా, అబ్దుల్లా, జిలాని, ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో గోను బాబు

**- ఒక రోజు ముందుగానే లబ్ధిదారులకు అందజేత**

**నాయుడుపేట– సూర్య వాస్తవం :** తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం భీమవరం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం శరవేగంగా సాగింది.

ఆదివారం సెలవు కావడంతో లబ్ధి దారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఒక రోజు ముందుగానే, శనివారం పింఛన్లను పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు, నాయుడుపేట ఏఎంసీ డైరెక్టర్, భీమవరం గ్రామ ఉపసర్పంచ్ గోనుబాబు, అగ్రికల్చర్ అసిస్టెంట్ వంశీ రెడ్డి పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యమని తెలిపారు. వృద్ధులు, వికలాంగులు, విధవలు వంటి అర్హులైన ప్రతి






ఒక్కరికీ సమయానికి పింఛన్లు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సెలవు దినం కారణంగా పంపిణీలో అంతరాయం కలగకుండా ముందస్తుగా కార్యక్రమం నిర్వహించడం ప్రభుత్వం పేదల పట్ల చూపుతున్న చిత్తశుద్ధికి నిదర్శనమని తెలిపారు. నెలవల విజయశ్రీ సూచనలు, నెలవల సుబ్రహ్మణ్యం మార్గ దర్శకాల మేరకు భీమవరం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పారదర్శకంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా సంక్షేమ పథకాల అమలు కొనసాగుతుందని స్పష్టం చేశారు. పింఛన్ల పంపిణీతో గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది. లబ్ధిదారులు ప్రభుత్వానికి, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ పాఠశాలలో ఆకట్టుకున్న విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన






**లింగాల – సూర్య వాస్తవం :** జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవం సందర్భంగా శనివారం వెలిదండ్ల మహాత్మా గాంధీ పాఠశాల లో విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన ఘనంగా నిర్వహించగా, విద్యార్థులందరూ తమ నైపుణ్యాలను ఉపయోగించి ఎన్నో అద్భుతమైన ప్రాజెక్టులను తయారు చేశారు. సింహాద్రిపురం నుంచి వచ్చిన శ్రీమేధ హైస్కూల్ విద్యార్థులు, శ్రీ వివేకానంద హైస్కూల్ విద్యార్థులు ప్రాజెక్టులను చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిలుగా విచ్చేసినటువంటి మాజీ సింగిల్ విండో అధ్యక్షులు.కె.కేశవ రెడ్డి , వైసీపీ యూత్ ప్రెసిడెంట్ రామ్ లక్ష్మణ్ రెడ్డి , రాఘవేంద్ర రెడ్డి లు హాజరై మాట్లాడుతూ చిన్నారులు అద్భుతమైన ప్రాజెక్టులను తయారు చేశారని. విద్యార్థులు మంచి నైపుణ్యాలను కలిగి ఉన్నారని హర్షం వ్యక్తం చేశారు. చిన్న వయస్సులోనే సాంకేతిక పరిజ్ఞానాన్ని కలిగి ఉన్నారని విద్యార్థులందరిని అభినందించారు. విద్యార్థుల మేధస్సుకు,నైపుణ్యాలకు ,అభివృద్ధికి కారణమైన ఉపాధ్యాయులందరిని అభినందించారు. తమ విద్యాసంస్థను కేవలం విద్యారంగం లో మాత్రమే కాకుండా పోటీ పరీక్షల రంగం వైపు సాంకేతిక రంగం వైపు తీసుకెళ్తున్న మహాత్మా గాంధీ పాఠశాల కరస్పాండెంట్.జి.చిన్న హరి కుమార్ ని ప్రత్యేకంగా సన్మానించారు. అనంతరం పాఠశాల కరెస్పాండెంట్ చిన్న హరి కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల కృషి , విద్యార్థుల క్రమశిక్షణ పాఠశాల అభివృద్ధికి కారణమని.. ఇంకా ఎన్నో సాధిస్తామని సగర్వంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శరత్ రెడ్డి టీచర్స్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.


# అంజన ఆలయంలో విశేష పూజలు

**సింహాద్రిపురం – సూర్య వాస్తవం :** సింహాద్రిపురం గ్రామంలో అతి పురాతనమైన ఆంజనేయ స్వామి ఆలయంలో శని వారాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్య ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారాన్ని పురస్కరించుకొని వేకువజామునే స్వామి వారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన అష్టోత్తర శతనామావళి ఆకు పూజ తదితర పూజ కైకర్యాల అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రధాన అర్చకులు నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి శనివారం మంగళవారం భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని విశేష పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించి పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ తెలుగు మహాసభలో పాల్గొన్న తులసి రెడ్డి




**అమలాపురం – సూర్య వాస్తవం:** ప్రపంచంలో 6806 భాషలు ఉన్నాయని,భారత దేశంలో 1652 భాషలు ఉన్నాయని అందులో మన మాతృభాష తెలుగు భాష ఒకటి ఒకటి అని, దీనిని పరిరక్షించు కోవడం మనందరి బాధ్యత అని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. శనివారం డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో,అమలాపురంలో కిమ్స్ మెడికల్ కళాశాల ప్రాంగణంలో కళాశాల చైర్మన్,మాజీ శాసన మండలి సభ్యులు శ్రీ చైతన్య రాజు అధ్యక్షతన మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఒరిస్సా గవర్నర్ కంభంపాటి హరిబాబు, శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, పద్మభూషణ్ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్,ప్రవచనకర్తలు చాగంటి కోటేశ్వరరావు,గరికపాటి నరసింహారావు, ప్రముఖ సినీ కవి తనికెళ్ల భరణి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ తెలుగు భాష మన వారసత్వపు ఆస్తి అని,దీనిని పరిరక్షించి భావితరాలకు అందించాల్సిన పవిత్ర బాధ్యత మన మీద ఉంది అన్నారు.ప్రపంచీకరణ నేపథ్యంలో పరాయి భాషకు కిరాయి మనుషులుగా మారిపోయి తెలుగు వద్దు ఇంగ్లీష్ వద్దు,అమ్మ వద్దు మమ్మీ ముద్దు, నాన్న వద్దు డాడీ ముద్దు అనే దుష్ట సంస్కృతి మన సమాజంలో రోజురోజుకు పెరిగిపోతోందని విచారం వ్యక్తం చేశారు. దీనికి తోడు గత వైకాపా ప్రభుత్వం పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని రద్దు చేస్తూ జీవో 85 ఇవ్వడం చారిత్రక తప్పిదమని,ఆ జీవోను తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలోనే ప్రభుత్వం కొనసాగించడం మరింత శోచనీయం అని అన్నారు.ఇది ఇలాగే కొనసాగితే అచిర కాలములో మధురమైన మన మాతృభాష తెలుగు భాష మృత భాషగా మారుతుందని ఆవేదన వెలుబుచ్చారు. శ్రీకృష్ణదేవరాయలు దేశభాషలందు తెలుగు లెస్స అని చెబితే నేటి పాలకులు దేశభాషలందు తెలుగు లెస్ అని చెప్పడం శోచనీయం అన్నా రు.శ్వాస, భాష ఒకటే. శ్వాస ఆగితే మనిషి చస్తాడు. భాష ఆగితే జాతి చస్తుంది. కాబట్టి పాఠశాల విద్యలో తెలుగు మాధ్య మాన్ని రద్దు చేస్తూ గత వైకాపా ప్రభుత్వం జారీ చేసిన జీవో 85ను వెంటనే రద్దు చేయాలని,ప్రాథమిక విద్యలో అటు ప్రభుత్వ పాఠశాలల్లో ఇటు ప్రైవేట్ పాఠశాలల్లో తెలుగు మాధ్యమాన్ని తప్పనిసరి చేయాలని, తెలుగు మాధ్యమంలో చదివిన వారికి ఉన్నత విద్యా ప్రవే శాలలో, ఉద్యోగాలలో రెండు శాతం అదనపు మార్కులు కలపాలని తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అప్పుడే తెలుగు భాష రక్షింపబడుతుందని ఆయన అన్నారు..

# మహిళను గౌరవించడం అంటే సమాజాన్ని గౌరవించడం....

- మహిళా విభాగం
  డీఎస్పీ మహబూబ్ బాషా
- అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేళ ..
  మహిళా పోలీసుల సైకిల్ ర్యాలీ




**అనంతపురం క్రైమ్ – సూర్య వాస్తవం :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని అనంతపురం నగరంలో ఈరోజు జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు మహిళా పోలీస్ విభాగం ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. మహిళల భద్రత, గౌరవం, సాధికారతపై ప్రజల్లో చైతన్యం పెంపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతపురం మహిళా విభాగం డిఎస్పి మహబూబ్ బాషా, అనంతపురం అర్బన్ డిఎస్పి వి. శ్రీనివాసరావు, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ ప్రారంభమైంది. జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ అంబేద్కర్ విగ్రహం కూడలి, సప్తగిరి సర్కిల్, సుభాష్ రోడ్, క్లాక్ టవర్ మీదుగా ఎన్టీఆర్ సర్కిల్ వరకు సాగింది. ఈ సందర్భంగా డిఎస్పిలు మాట్లాడుతూ... మహిళలపై జరిగే నేరాలను అరికట్టడంలో పోలీస్ శాఖ కట్టుబడి ఉందని తెలిపారు. “మహిళలు భయపడకుండా ముందుకు రావాలి. సమస్యలు ఎదురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలి. మహిళా హెల్ప్‌లైన్, శక్తి టీమ్స్ వంటి సేవలను వినియోగించుకోవాలి” అని సూచించారు. సమాజంలో మహిళలకు గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, కుటుంబ స్థాయి నుంచే బాలికలకు సమాన హక్కులు, అవకా శాలు కల్పించాలన్నారు. యువతలో లింగ సమానత్వంపై చైతన్యం పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

మహిళా పోలీస్ సిబ్బందితో పాటు శక్తి టీమ్స్ ర్యాలీలో పాల్గొని మహిళా రక్షణ, చట్టపరమైన అవగాహన, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే విధానాలపై ప్రజలకు సందేశం అందించారు. ఈకార్యక్రమంలో పలువురు సీఐలు, ఎస్ఐలు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, మహిళా పోలీస్ సిబ్బంది, పోలీస్ శక్తి టీమ్స్, అలాగే కళాశాలలు మరియు పాఠశాలల విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. విద్యార్థులు మహిళా హక్కులు, బాలికల విద్య, వేధింపుల నిరోధం వంటి అంశాలపై ప్లకార్డులు ప్రదర్శించారు. “మహిళను గౌరవించడం అంటే సమాజాన్ని గౌరవించడం” అనే నినాదాలతో నగరంలో చైతన్య వాతావరణం నెలకొల్పారు.




# నందీశ్వరాలయం విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఆర్జీయుకేటీ విద్యార్థులు




**వేంపల్లె – సూర్య వాస్తవం:** ఆర్జీయూకేటీ ఆర్కే వ్యాలీ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు వేంపల్లి మండలం నందిపల్లి లో జరిగిన నాలుగు రోజుల పాటు నందీశ్వరాలయం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలలో తమ వంతు సామాజిక సేవ కార్యక్రమాలను కొనసాగించారు. ఈ సందర్భంగా విద్యార్థులు క్యూ లైన్లను కమబద్ధీకరించడం, వాహనాల ట్రాఫిక్‌ను నియంత్రించడం, అక్కడికి వచ్చేసిన భక్తాదులకు అన్న ప్రసాదాలను, నీటిని అందించడం జరిగింది. విద్యార్థి దశ నుండే సామాజిక సేవ కార్యక్రమాలలో పాల్గొనడం వలన వారికి సేవా దృక్పథం అలవాటవుతుందని ఆర్కే వ్యాలీ డైరెక్టర్ ప్రొఫెసర్ ఏవీఎస్ఎస్ కుమారస్వామి గుప్తా తెలిపారు. నంది పల్లెకు విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తమ వంతు కృషి చేసిన ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవలకు గాను ఆలయ కమిటీ వారు ప్రత్యేకంగా అభినందించారని తెలిపారు.



# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

**- స్వచ్ఛ రథాన్ని ప్రారంభించిన జడ్పీటీసీ మారెడ్డి లత రెడ్డి**



**సింహాద్రిపురం – సూర్య వాస్తవం:** గ్రామాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడంతో పాటు ప్రజలకు ప్రయోజనం చేకూర్చే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ‘స్వచ్ఛ రథం’ కార్యక్రమం శనివారం సింహాద్రి పురం మండలంలో ఘనంగా ప్రారంభమైంది. పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లత రెడ్డి,మాజీ జడ్పీటీసీ పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి,మరియు ఎంపీ డీఓ శ్రీనివాసరెడ్డి ఈ రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా మారెడ్డి లతా రెడ్డి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం సిద్ధిస్తుందని స్వచ్ఛ రథం ద్వారా వ్యర్థాల నిర్వహణ సుల భతరం అవుతుందని ప్రజలు తమ వద్ద ఉన్న పనికిరాని సామాగ్రిని ఇచ్చి,వాటికి ప్రతిగా నిత్యవసరాలను పొంది ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. గ్రామాల్లోని ఇళ్ల నుంచి వృధా సామాగ్రిని (పాత సామాన్లు, ప్లాస్టిక్ వంటివి) స్వచ్ఛ రథం సేకరిస్తుందని ఆ వృధా సామాగ్రికి బదులుగా ప్రజలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేయడం ఈ కార్యక్రమం ప్రత్యేకతని ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదుపాయాన్ని ప్రతి ఒక్కరూ వినియో గించుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి కోరారు. దీనివల్ల గ్రామాలు శుభ్రం గా ఉండటమే కాకుండా, వ్యర్థాలకు విలువ లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది,పంచాయతీ కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాలలో రెండవ రోజు సైన్స్ ఎక్స్‌పో ప్రదర్శన




**కదిరి – సూర్య వాస్తవం :**పట్టణంలో ని నారాయణ పాఠశాలలో రెండవ రోజు సైన్స్ ఎక్స్పో ప్రాజెక్ట్ ప్రదర్శనలో భాగంగా విద్యార్థిని ,విద్యార్థుల సైన్స్ పరిజ్ఞానం లో అభ్యాస ప్రక్రియ శనివారం ఘనంగా నిర్వహించారు, విద్యార్థిని ,విద్యార్థులు తమ తమ అభ్యాస ప్రక్రియల నమూనాలను స్వయంగా తయారు చేసుకుని వారి తల్లిదండ్రుల ముందు తోటి విద్యార్థిని విద్యార్థుల సమక్షంలో వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు, తల్లిదండ్రులు కూడా అబ్బురపరిచేలా వారి వివరణ ఎంతగానో అలరించాయి అనంతరం నారాయణ పాఠశాలల ఏజీఎం రమేష్ బాబు ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ కార్యక్రమా నికి విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు, ఈ సందర్భంగా నారాయణ పాఠశాలల క్లస్టర్ ప్రిన్సిపల్ పఠాన్ సర్ఫరాజ్ ఖాన్ మాట్లాడుతూ నేటి విద్యా రంగంలో విద్యార్థులు అన్ని రంగాలలో రాణించే విధంగా నారాయణ పాఠశాలలు ముందుంటాయని పేర్కొన్నారు, విద్యార్థిని విద్యార్థులకు విద్యతో పాటు విషయంతో కూడిన విద్యను అభ్యసిస్తున్నామని తెలిపారు, అనంతరం ఉత్తమ అభ్యాస ప్రక్రియను తయారుచేసిన మరియు ప్రదర్శించి, వ్యాఖ్యానించిన విద్యార్థి విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు, ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాల అకాడమిక్ డీన్ జి విష్ణువర్ధన్ రెడ్డి, ఏవో జక్రియ, ప్రోగ్రామ్ ఇంచార్జ్ రెడ్డి హరిత, వైస్ ప్రిన్సిపల్ కుమార్, ఈ చాంప్స్ వైస్ ప్రిన్సిపల్ నియామత్, ఈ కిడ్జి వైస్ ప్రిన్సిపల్ రాసినని హరిత, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- ఒకరోజు ముందే పెన్షన్ల పంపిణీ**

**- యాదవ్ డిసిఎంఎస్ చైర్మన్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.నాగేశ్వరరావు**



**కర్నూల్ – సూర్య వాస్తవం:** స్థానిక మండల పరిధిలో కల్లూరు కరీంనగర్ 31వ వార్డు సచివాల యల పరిధిలో గల అర్హులైనవారికీ పింఛన్ల పంపిణీ కార్యక్రమం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ కార్య క్రమం డీసీఎంఎస్ చైర్మన్ వై.నాగేశ్వరరావు యాదవ్, వార్డు ఇన్చార్జి శైలజ యాదవ్ సచివాలయ సిబ్బంది కలిసి పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అవ్వ తాతలు వారి సంతోషాన్ని వ్యక్తపరుస్తూ పేదవాళ్లకి ఇబ్బంది కలగకుండా పండగలు వచ్చిన, ఆదివారాలు వచ్చిన ఒకరోజు ముందే పింఛన్లు పంపిణీ చేసి పేదవారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా వారికి సంతోషపెట్టే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలకాలం ఆయు ఆరోగ్యాలతో సంతోషంగా ఉంటూ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలియజేశారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ





**వేంపల్లె – సూర్య వాస్తవం:** తలిశెట్టి సుబ్రహ్మణ్యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) వేంపల్లిలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసుల రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్య క్రమంలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి సతీమణి, భూమిరెడ్డి ఉమాదేవి మార్చిలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాయబోయే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ,వారందరికీ పరీక్ష సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఉమాదేవి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు విద్యార్థుల ఉన్నత శిఖరాలకు తొలి అడుగు లాంటిదని దాన్ని సరిగా వేయగలిగినప్పుడే అనుకున్న లక్ష్యాలను గమ్యాలను చేరుకుంటారని కావున విద్యార్థులందరూ ప్రణాళిక బద్ధంగా చదువుతూ పరీక్షలు బాగా రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి పై చదువులకు అర్హులు కావాలని ఆకాంక్షించారు. పదవ తరగతిలో పదికి పది పాయింట్లు సాధించిన విద్యార్థులందరికీ 10 వేల రూపాయలు చొప్పున ప్రోత్సాహక బహుమతిని ప్రకటించారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాధికారి వెంకట్రామి రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ శ్రీ రామ్ గోపాల్ రెడ్డి ప్రోత్సాహంతో విద్యాభివృద్ధికి చేయూతనందిస్తున్న ఉమాదేవికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు జీవీ రమణ, డివి సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పవన్ కుమార్ కుటుంబానికి అండగా ఉంటాం...

**- ఏపీజేఏసీ అమరావతి చైర్మన్ ఆర్ ఎన్ దివాకర్ రావు**



**అనంతపురం – సూర్య వాస్తవం :** అనంతపురం కోఆపరేటివ్ ఉద్యోగి పవన్ కుమార్ కుటుంబానికి అండగా నిలుస్తామని ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ దివాకర్ రావు స్పష్టం చేశారు.ఇటీవల ఏపీ జెఎసి అమరావతి నాలుగో మహాసభకు వెళుతున్న సమయంలో ఆకస్మికంగా గుండె పోటుతో కోపరేటివ్ ఉద్యోగి పవన్ కుమార్ మరణించిన విషయం తెలిసిందే.... వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని వారి కుటుంబాల రక్షణ కోసం తీసుకుంటున్న చర్యలలో భాగంగా పవన్ కుమార్ భార్య ప్రత్యూషకు కారుణ్య నియామకం కేవలం 22 రోజుల్లోపు అందించేలా చర్యలు తీసుకున్నారు. భార్యకు కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగ నియామక పత్రాన్ని శనివారం నాడు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ అందజేశారు. ఈ ఏపీ జెఎసి అమరావతి చైర్మన్ ఆర్.ఎన్ దివాకర్ రావు మాట్లాడుతూ.....అనంతపురం కలెక్టర్ ఓ ఆనంద్, సంయుక్త కలెక్టర్ విష్ణు చరణ్ కు ఏపీజేసీ అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, అసోసియేట్ చైర్మన్, రాష్ట్ర సహకార సంఘం అధ్యక్షులు టీవీ ఫణి పేర్రాజు, కోపరేటివ్ ఆఫీసర్స్ అరుణ కుమారి, వెంకట్రాంరెడ్డి మరియు కలెక్టరేట్ ఏ సెక్షన్ వారికి 22 రోజులలోనే పవన్ కుమార్ కుటుంబానికి కారుణ్య నియామకం కింద ఉద్యోగం కల్పించిన కలెక్టర్, సంయుక్త కలెక్టర్ కు ఏపీ జేఏసీ అమరావతి తరఫున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.బాధిత కుటుంబాలు ఎదుర్కొనే ఆర్థిక, సామాజిక సమస్యలను దృష్టిలో ఉంచుకుని వారి కుటుంబంలో అర్హత కలిగిన వారికి కారుణ్య నియామకం ద్వారా ప్రభుత్వం ఉద్యోగం కల్పిస్తోం దన్నారు. అందులో భాగంగా పవన్ కుమార్ భార్య ప్రత్యూష కు కో–ఆపరేటివ్ జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం అవకాశం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ జెఎసి అమరావతి సభ్యులు సురేఖ రావు, అసోసియేట్ చైర్మన్ మల్ల రాయుడు, ట్రెజరర్ సంతోష్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ తలారి పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు




# బాణసంచా కేంద్రంలో జరిగిన ఘోర ప్రమాదం బాధాకరం

**- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి**
**- మృతులకుటుంబాలకు ప్రభుత్వం తగిన ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి**
**- దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు**



**పులివెందుల – సూర్య వాస్తవం:** కాకినాడ జిల్లా మెట్ల పాలెం గ్రామంలో జరిగిన బాణసంచా తయారీ కేంద్రం పేలుడు ఘటనపై దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలాప్రసాద్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ భారీ పేలుడు విషాదకరమని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో పలువురు కార్మికులు మృతి చెందడంశ్రీ తనను తీవ్రంగా కలచివేసిందని ఆయన అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్న అన్నారు. ఈ పేలుళ్ల మృతి చెందిన వారికి ప్రభుత్వం ఎక్స్రేషియా తగినంత ప్రకటించాలన్నారు. పేలుడు ధాటికి చుట్టుపక్కల ఇళ్లు ధ్వంసం కావడం అత్యంత బాధాకరమన్నారు. గాయపడిన వారందరికీ అత్యుత్తమ వైద్యం అందేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరుతున్న అన్నారు.

# బోధనలో సహకారం కోసమే టీచ్ టూల్ శిక్ష

**- లీడర్షిప్ ఫర్ ఈక్విటీ ప్రతినిధులు పాండవుల సాయిరాం, నాగేంద్ర.**





**అన్నమయ్య బ్యూరో– సూర్య వాస్తవం:** బోధనలో ఉపాధ్యాయులకు సహకారం అందించడానికే టీచ్ టూల్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు లీడర్షిప్ ఫర్ ఈక్విటీ ప్రతినిధులు పాండవుల సాయిరాం, నాగేంద్ర పేర్కొన్నారు. “బోధనా సాధనాల ఆధారంగా తరగతి గది పరిశీలన” అనే అంశంపై డైట్ అధ్యాపకులకు నిర్వహిస్తున్న ఆరు రోజుల శిక్షణా కార్యక్రమం శనివారం ఉదయం డైట్ నందు ప్రారంభమైంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలుదేశాలలో తరగతి గదులలో బోధనా కార్యక్రమం ఎలా జరుగుతుందో పరిశోధన చేసి బోధనలో ఉపాధ్యాయులకు సహకారం అందించే ఉద్దేశ్యంతో ఈ ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష సహకారంతో ఎస్సీఈఆర్టీ ఆధ్వర్యంలో ఇప్పటికే 15,350 వేల మందికి పైగా ప్రధానోపాధ్యా యులకు, ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. తరగతిగది బోధనాభ్యసనలో పరిశీలన, పర్యవేక్షణ అనేది చాలా కీలకమైన అంశం అన్నారు. తరగతిగది బోధన ఆహ్లాదకరంగా ఉండడానికి ఉపాధ్యా యులు, విద్యార్థుల మధ్య స్నేహపూర్వ సంబంధాలు ఉండాలన్నారు. చర్చలు, కృత్యాల ద్వారా బోధన అభ్యసన జరిగినప్పుడు విద్యార్థులలో జ్ఞాన సమపార్జున ఏర్పడుతుందన్నారు. డైట్ అధ్యాపకులు శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదుల్లో అమలు చేస్తూ, నిరంతర పరిశీలనతో పాటు అవసరమైన సూచనలు చేస్తే ఉత్తమ ఫలితాలు సాధ్యమవుతాయని అన్నారు. ఈకార్యక్రమంలో కోర్సు కోఆర్డినేటర్ మడితాటి నరసింహారెడ్డి, డైట్ అధ్యాపకులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య స్కూల్లో ఘనంగా విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన దినోత్సవం

**విద్యార్థులలోని ప్రతిభ మేధస్సును కనబరుస్తుంది సైన్స్ ఫెయిర్**




**పామిడి – సూర్య వాస్తవం:** విజ్ఞాన శాస్త్ర విద్యతోనే దేశాభివృద్ధి సాధ్యమని శ్రీ చైతన్య పాఠశాల సీఈఓ సంతోష్ రెడ్డి డైరెక్టర్ రమణారెడ్డి పేర్కొన్నారు. స్థానిక శ్రీ చైతన్య పాఠశాల నందు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీ చైతన్య పాఠశాల సీఈఓ సంతోష్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి ఏటా ఫిబ్రవరి 28వ తేదీని జాతీయ సైన్స్ దినోత్సవం గా ఎంతో ఘనంగా జరుపుకుంటారు.జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకోవడానికి ప్రధాన కారణం సర్ సి.వి. రామన్ చేసిన రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణ అని విద్యార్థులకు తెలియజేశారు.1928 ఫిబ్రవరి 28న ఆయన కాంతి పరిక్షేపణ సిద్ధాంతాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని, దేశంలో సైంటిఫిక్ , రీసెర్చ్, ఇన్నోవేషన్ను ప్రోత్సహించడానికి ఏటా ఈ రోజున ఘనంగా వేడుకలు నిర్వహిస్తారు. ఈ గొప్ప విజయానికి గుర్తింపుగా 1930లో ఆయనకు నోబెల్ బహుమతి అందుకున్నారని అంతేకాకుండా భారత ప్రభుత్వం సివి రామన్ గారి సైన్స్ సేవలను గుర్తిస్తూ భారతరత్న పురస్కారంతో సత్కరించిందని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులలోని ప్రతిభ మేధస్సును గుర్తించడానికి సైన్స్ ప్రాజెక్టు ఎంతగానో దోహదపడతాయని విద్యార్థులకు తెలియజేశారు. శాస్త్ర సాంకేతిక రంగంలో విద్యార్థులు రాణించాలని సూచించారు విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యతను వెలికి తీయడానికి ఇలాంటి ప్రాజెక్టులు ఎంతగానో దోదపడతాయని తెలియజేశారు. విద్యార్థుల తయారుచేసిన ప్రాజెక్టులను ఆవిష్కరిస్తూ వాటి పనితీరుపై విద్యార్థులు వివరించగా వారిని సంతోష్ రెడ్డి, రమణారెడ్డి అభినందించారు . విద్యార్థిని విద్యార్థులు తమదైన శైలిలో నూతన ఆవిష్కరణతో విజ్ఞాన శాస్త్రానికి సంబంధించి సౌర వ్యవస్థ, మానవ శరీరంలోనే అవయవాల పనితీరు, విద్యుత్ సరఫరా, మానవ శ్వాస వ్యవస్థ, గుండె నుండి రక్తం సరఫరా వ్యవస్థ, వివిధ రకాల వ్యవసాయ నమూనాలను విద్యార్థులు ప్రదర్శించారు. పాఠశాల డైరెక్టర్ రమణారెడ్డి మాట్లాడుతూ నిత్య జీవితంలో ప్రతి ఒక్కరికి విజ్ఞాన శాస్త్రం అవసరమని , నేటి ఆధునిక కాలంలో ప్రపంచమంతా శాసన సాంకేతిక రంగాల్లో ముందుకు వెళుతుందని దానికి అనుగుణంగా విద్యార్థులు కూడా ఆలోచన విధానాల్లో మార్పు రావాలని నూతన ఆవిష్కరణలకు మన వంతు ప్రయత్నం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# శ్రీనివాస స్కూల్లో సైన్స్ డే ఎగ్జిబిషన్

**పాఠశాల కరస్పాండెంట్ కేశవులు**




**వేంపల్లె– సూర్య వాస్తవం:** వేంపల్లిలో సైన్స్ డే సందర్భంగా ఘనంగా శ్రీనివాస హై స్కూల్ లో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమం విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకత మరియు ఆవిష్కరణాత్మక ఆలోచనలను ప్రోత్సహించింది. విద్యార్థులు భవిష్యత్ నగర నిర్మాణంపై ప్రత్యేక దృష్టితో ఫ్యూచర్ సిటీ అమరావతి నగర ప్రణాళిక నమూనాను రూపొందించి ప్రదర్శించారు. ఆ ప్రాజెక్ట్ సందర్శకుల ప్రశంసలను అందుకుంది. అలాగే సునామీ కాన్సెప్ట్ మరియు హైడ్రోఎలక్ట్రిక్ పవర్ ఉత్పత్తి విధానంపై రూపొందించిన నమూనాలు శాస్త్రీయ వివరణలతో ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ప్రకృతి విపత్తులు పునరుత్పాదక శక్తి వనరులపై అవగాహన కల్పించారు. కొంతమంది విద్యార్థులు విద్యుత్ వినియోగం లేకుండా పనిచేసే హైడ్రాలిక్ కాలింగ్ బెల్ నమూనాను తయారు చేసి ప్రదర్శించారు. ఈ వినూత్న ఆవిష్కరణ అందరి దృష్టిని ఆకర్షించింది. 9వ తరగతి విద్యార్థులు ఎగ్జిబిషన్‌కు విచ్చేసిన వారి రక్తగ్రూప్‌లను పరీక్షించి, రక్తదానంపై అవగా హన కార్యక్రమాన్ని నిర్వహించారు. వారి సేవా దృక్పథం మరియు సామాజిక బాధ్యత అందరిని మెప్పించింది. వివిధ శాస్త్రీయ ప్రాజెక్టులు పాఠశాల విద్యార్థులు మరియు తల్లిదండ్రుల ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సైన్స్ ఎగ్జిబిషన్ విద్యార్థుల ప్రతిభను వెలుగులోకి తెచ్చిన విజయ వంతమైన కార్యక్రమంగా నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిబిషన్‌ను సందర్శించిన తల్లి దండ్రులందరినీ ప్రత్యేకంగా అభినం దించారు. తమ పిల్లల ప్రతిభను ప్రోత్సహించడానికి సమయం కేటాయించి విచ్చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నేటి శాస్త్ర సాంకేతిక రంగాలను అన్వేషించేందుకు ముందుకు వచ్చిన విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రదర్శన స్టాళ్లను సందర్శించి, ప్రాజెక్టులను ఆసక్తిగా పరిశీలించారు. వారు ప్రాజెక్టుల ఫోటోలు మరియు వీడియోలు తీసుకుని తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. తమ పిల్లల ప్రతిభను చూసి గర్వంగా భావించారని తెలియజేశారు.

# నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవం, సైన్ డే వేడుకలు

**- నారాయణ విద్యాసంస్థల అధినేత కొట్టే నారాయణరెడ్డి**




**వేంపల్లె – సూర్య వాస్తవం:** నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవం, సైన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు నారాయణ విద్యాసంస్థల అధినేత కొట్టే నారాయణరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సర్ సి వి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులు రూపొందించిన వివిధ శాస్త్రీయ ప్రాజెక్టులను సందర్శించి, అవి నిత్యజీవితంలో ఉపయోగపడే విధంగా రూపొందించారని కొట్టే నారాయణరెడ్డి విద్యార్థులను ప్రశంసించారు. అనంతరం కొట్టె నారాయణ రెడ్డి మాట్లాడుతూ సైన్స్ అనేది కేవలం నాలుగు గోడల మధ్య లేదా పాఠ్యపుస్తకాలకే పరిమితం కాదని, మనం ప్రకృతిలో చూసే ప్రతి అంశంలోనూ సైన్స్ నిక్షిప్తమై ఉందని పేర్కొన్నారు. భావితరాలకు ఉపయోగపడే విధంగా శాస్త్రాన్ని అభివృద్ధి చేసి రాబోయే తరాలకు మార్గదర్శకంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థిని అభినందించి వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఉపాధ్యాయులు సైతం కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ టీ. విజయకుమార్ మరియు ఉపాధ్యాయ బృందం హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మన స్టార్లు 40 నుంచి 45 వైపు..

# అప్పటికి పాన్ వరల్డ్ చిక్కుతుందా?



పాన్ ఇండియా బాక్సాఫీస్‌ను శాసిస్తున్న సౌతిండియా టాప్ స్టార్లు ఇప్పుడు 40 ప్లస్ (ఏజ్) క్లబ్‌లో అత్యంత శక్తివంతంగా కొనసాగుతున్నారు. అయితే మరో ఐదేళ్లలో వీరి వయస్సు, భవిష్యత్ ప్రయాణం ఎలా ఉండబోతోందో ఒక విశ్లేషణాత్మక కథనం పరిశీలిస్తే... ప్రస్తుతం భారతీయ సినిమా మార్కెట్‌ను తమ భుజాలపై మోస్తున్న టాప్ హీరోలంతా 40 ఏళ్ల మైలురాయిని దాటేశారు. వీరిలో కొందరు 50కి చేరువలో ఉండగా.. మరికొందరు ఇప్పుడే 40లోకి అడుగుపెట్టారు. వీరంతా తమ కెరీర్‌లో సుమారు 20 ఏళ్ల అనుభవాన్ని గడించి ఇప్పుడు -పీక్ స్టేజ్-లో ఉన్నారు. మరో ఐదేళ్లలో వీరి స్థానం, ఎనర్జీ లెవెల్స్ లో చాలా మార్పులు చోటు చేసుకుంటాయనడంలో సందేహం లేదు.మహేష్ బాబు (50): 1999లో -రాజకుమారుడు- చిత్రంతో హీరోగా పరిచయమై 27 ఏళ్లుగా ఇండస్ట్రీని ఏలుతున్నారు. ప్రస్తుతం మహేష్ వయసు 50. ఈ ఏజ్ లోను ఎంతో ఎనర్జిటిక్ గా రాజమౌళితో భారీ యాక్షన్ అడ్వెంచర్ తో గ్లోబల్ స్టార్‌గా ఎదిగేందుకు సిద్ధమయ్యారు. మరో ఐదేళ్లు గడిస్తే 2030లోకి కాలం మారుతుంది. అప్పటికి 55 ఏళ్ల వయస్సులోనూ ఆయన తన ఫిజిక్‌తో కుర్ర హీరోలకు పోటీనిస్తూనే ఉంటారు. సూపర్ స్టార్ కృష్ణ తన 70ల ఏజ్ వరకూ కూడా స్టార్ హీరోగా తన అసమానమైన ఎనర్జీతో అలరించారు. అదే బాటలో మహేష్ కూడా ప్రయాణిస్తారని అంచనా. వారణాసి మొదలు మహేష్ మరో కొత్త ఇన్నింగ్స్ ని ప్రపంచ మార్కెట్లో చూపించబోతున్నారు. ప్రభాస్ (46): 2002లో -ఈశ్వర్-తో మొదలైన ప్రయాణం 24 ఏళ్లు పూర్తి చేసుకుంది. 46 వయసులో ప్రభాస్ అదరగొడుతున్నాడు. అతడి ఎనర్జీ లెవల్స్ పీక్స్ లో ఎలివేట్ అవుతున్నాయి. ఒడ్డు పొడుగు భుజబలం కండబలంలో ప్రభాస్ కి ఎదురే లేదు! అని నిరూపణ అవుతోంది. -బాహుబలి-తో ఇండియాలోనే మొట్టమొదటి పాన్ ఇండియా స్టార్‌గా, తొలి 1000 కోట్ల క్లబ్ హీరోగా అవతరించారు. ప్రస్తుతం నాగ్ అశ్విన్ తో కల్కి 2898 ఏడితో మరో లెవల్ చూపించబోతున్నాడు. 50 ఏళ్లు దాటినా ఆయన మాస్ ఇమేజ్, కటౌట్ బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపిస్తూనే ఉంటుంది. అల్లు అర్జున్ (43): 2003లో -గంగోత్రి-తో ఎంట్రీ ఇచ్చి 23 ఏళ్లుగా స్టార్ గా రాణిస్తున్నారు. -పుష్ప-తో నేషనల్ సెన్సేషన్‌గా మారారు. మరో ఐదేళ్లలో 48 ఏళ్ల వయస్సులోనూ ఆయన డ్యాన్స్, ఎనర్జీ తగ్గే ప్రసక్తే లేదని ఆయన లైనప్ చూస్తే అర్థమవుతుంది. అతడు పుష్ప 2 తో 1000 కోట్ల క్లబ్ హీరోగా సత్తా చాటాడు. ప్రభాస్ తర్వాత ప్రామిస్సింగ్ పాన్ ఇండియన్ హీరోలలో ఒకరిగా అల్లు అర్జున్ తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారు. తదుపరి అట్లీ దర్శకత్వంలోని భారీ సైఫై ఫాంటసీ చిత్రంతో తన స్థాయిని మరో లెవల్ కి తీసుకెళ్లబోతున్నారు. మరో ఐదేళ్లలో బన్ని స్థాయిని ఒక హాలీవుడ్ స్టార్ కి తక్కువగా చూడలేమని అభిమానులు బలంగా నమ్ముతున్నారు. జూనియర్ ఎన్టీఆర్ (42): 2001లో -నిన్ను చూడాలని-తో మొదలై 25 ఏళ్లుగా -మ్యాన్ ఆఫ్ మాసెస్-గా కొనసాగుతున్నారు. ===, దేవరతో గ్లోబల్ క్రేజ్ సంపాదించారు. మరో ఐదేళ్లలో అతడి వయసు 47. ఆ వయస్సులోనూ ఆయన నటన... డైలాగ్ డెలివరీ పాన్ ఇండియా మార్కెట్‌ను శాసిస్తాయి. డ్యాన్సుల్లో అతడు కింగ్ అని నిరూపించాడు. పాన్ ఇండియా స్టార్ గా తన స్థాయిని మరింత పెంచుకునేందుకు ప్రస్తుతం ప్రశాంత్ నీల్ తో డ్రాగన్ చిత్రంలో నటిస్తున్నాడు. ఇది పాన్ వరల్డ్ లో సంచలనాలు సృష్టిస్తుందని అంచనా వేస్తున్నారు. ప్రభాస్, అల్లు అర్జున్, చరణ్ తరహాలోనే 1000 కోట్ల క్లబ్ హీరోగా ఎన్టీఆర్ తన స్థాయిని మరో రేంజుకు తీసుకెళ్లబోతున్నాడు. రామ్ చరణ్ ట యష్ (40): వీరిద్దరూ ఇప్పుడే 40లోకి అడుగుపెట్టారు. చరణ్ 19 ఏళ్లుగా, యష్ 18 ఏళ్లుగా ఇండస్ట్రీలో ఉన్నారు. మరో ఐదేళ్లు వీరికి అత్యంత కీలకం. 45 ఏళ్ల వయస్సులో వీరు తమ కెరీర్ ప్రైమ్ టైమ్‌లో ఉంటారు. చిరుత చిత్రంతో కెరీర్ ప్రారంభించిన రామ్ చరణ్ రంగస్థలం, ధృవ చిత్రాలతో తనలోని పూర్తి స్థాయి నటుడిని బయటకు తీసారు. అభినయంలో తండ్రిని మించిన తనయుడిగా నిరూపించారు. ఆర్.ఆర్.ఆర్ తో చరణ్ 1000 కోట్ల క్లబ్ హీరో అయ్యాడు. చరణ్ ప్రస్తుతం -పెద్ది- చిత్రంలో నటిస్తున్నారు. భారతదేశంలోని టాప్ నాచ్ పాన్ ఇండియా స్టార్లలో ఒకరిగా సత్తా చాటుతున్నారు. ఇక కేజీఎఫ్, కేజీఎఫ్ 2 చిత్రాలతో రాకింగ్ స్టార్ యష్ భారతదేశంలోని ప్రామిస్సింగ్ స్టార్లలో ఒకరిగా ఎదిగారు. ప్రస్తుతం రామాయణం, టాక్సిక్ లాంటి చిత్రాలతో అతడు మరో స్థాయిని టచ్ చేయబోతున్నాడు. 45 ఏళ్ల వయసులో చరణ్, యష్ స్థాయి ఎలా ఉండబోతోందో అభిమానులు ఎవరికి వారు ఇమాజినేషన్ లో ఉన్నారు. భవిష్యత్తు ఎలా ఉండబోతోంది? మరో ఐదేళ్లలో మహేష్, ప్రభాస్ 50 క్రాస్ చేసినా.. చరణ్, ఎన్టీఆర్, యష్ 45లలో ఉన్నా.. వీరి ఎనర్జీ తగ్గే అవకాశం తక్కువ.



## టీ20 వరల్డ్ కప్ నుంచి పాకిస్థాన్ అవుట్...

# లంకపై గెలిచినా నిరాశే... సెమీస్ కు న్యూజిలాండ్




- శ్రీలంకపై 5 పరుగుల తేడాతో గెలిచిన పాకిస్థాన్
- సెమీస్ చేరాలంటే 64 పరుగుల తేడాతో గెలవాల్సిన పరిస్థితి
- పాక్ ఆశలపై నీళ్లు చల్లిన లంక కెప్టెన్ దాసున్ షనక
- సాహిబ్జాదా ఫర్హాన్ సూపర్ సెంచరీ వృథా
- లంక బౌలర్ మధుశంకకు మూడు వికెట్లు

టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీని పాకిస్థాన్ నిరాశతో ముగించింది. శ్రీలంకతో జరిగిన సూపర్-8 మ్యాచ్‌లో విజయం సాధించినప్పటికీ, పాక్ జట్టు సెమీఫైనల్ బెర్తును ఖరారు చేసుకోలేకపోయింది. సెమీస్ చేరాలంటే ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ కనీసం 64 పరుగుల తేడాతో గెలవాల్సి ఉంది. ఆ సమీకరణాన్ని అందుకోవడంలో పాక్ బౌలర్లు విఫలమవడంతో, కేవలం 5 పరుగుల తేడాతో గెలిచి టోర్నీ నుంచి నిష్క్రమించింది. శ్రీలంక బ్యాటర్లు ఆఖరి వరకూ పోరాడి పాక్ ఆశలపై నీళ్లు చల్లారు. దాంతో, మెరుగైన రన్ రేట్ తో ఈ గ్రూప్ నుంచి న్యూజిలాండ్ సెమీస్ చేరింది.

ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన శ్రీలంక బౌలింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 212 పరుగుల భారీ స్కోరు చేసింది. ఓపెనర్లు సాహిబ్జాదా ఫర్హాన్ (60 బంతుల్లో 100; 9 ఫోర్లు, 5 సిక్సర్లు), ఫకర్ జమాన్ (42 బంతుల్లో 84; 9 ఫోర్లు, 4 సిక్సర్లు) ఆకాశమే హద్దుగా చెలరేగారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు ఏకంగా 176 పరుగులు జోడించారు. అయితే చివర్లో లంక బౌలర్లు పుంజుకోవడంతో పాక్ వరుసగా వికెట్లు కోల్పోయింది.

అనంతరం, సెమీస్ చేరాలంటే 148 పరుగులకు మించి ఇవ్వకూడదన్న ఒత్తిడితో పాక్ బౌలింగ్ ప్రారంభించింది. లంక బ్యాటర్లు పవన్ రత్నాయకే (37 బంతుల్లో 58), కెప్టెన్ దాసున్ షనక (31 బంతుల్లో 76 నాటౌట్) పాక్ బౌలర్లపై విరుచుకుపడ్డారు. ముఖ్యంగా షనక 8 సిక్సర్లతో పాక్ సెమీస్ ఆశలను ఆవిరి చేశాడు. పాక్ బౌలర్లలో అబ్రార్ అహ్మద్ (3/23) రాణించినా ఫలితం లేకపోయింది. చివరకు లంక 207/6 స్కోరు చేయడంతో, పాక్ 5 పరుగులతో గెలిచినా టోర్నీ నుంచి ఇంటిబాట పట్టింది.



# శుభాలు వర్షించే వరాల వసంతం రంజాన్

**- రాయచోటి పట్టణం మాసాపేటలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి**





**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** శుభాలు, సిరులు వర్షించే వరాల వసంతం రంజాన్ అని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాయచోటి పట్టణం మాసాపేట ఊరి బయట వైఎస్ఆర్ సిపి పట్టణ అధ్యక్షుడు నవాజ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా శ్రీకాంత్ రెడ్డి పాల్గొనిముస్లిం మత పెద్దపెద్దలు, సోదరులతో కలసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఇఫ్తార్ పుణ్యకార్యమన్నారు. దేవుడు దయ, అల్లా ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలన్నారు. పేదవాడి ఆకలి విలువ తెలుసుకోవడమే రోజా ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో కలసి మెలసి జీవించాలన్నారు. స్వార్థ రాజకీయాలను విడనాడి, మంచిని ప్రోత్సహిస్తూ, ప్రజల బాగుకోసం, భవిష్యత్ తరాల అభివృద్ధి కోసం కృషి చేసినప్పుడే మంచి జరుగుతుందన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో ఇఫ్తార్ విందు ను ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ సిపి పట్టణ అధ్యక్షుడు నవాజ్ కు ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, వైఎస్ఆర్ సిపి మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, రాష్ట్ర మైనారిటీ కార్యదర్శులు షబ్బీర్, జాఫర్ అలీ ఖాన్, సంయుక్త కార్యదర్శి నవాజ్ క్రిష్, మున్సిపల్ విభాగం రాష్ట్ర కార్యదర్శి రియాజర్ రెహమాన్, ఎస్ పి ఎస్ రిజ్వాన్, మయానాఅశ్రఫ్ అలీ ఖాన్ , బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ భాస్కర్, మేధావుల ఫోరమ్ నియోజక వర్గ కన్వీనర్ జానం రవీంద్ర యాదవ్, కౌన్సిలర్లు సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, సుగవాసి శ్యామ్, జీఎండి ఇర్షాద్, ఇమ్రాన్, ఫయాజ్ అహమ్మద్, ఇర్ఫాన్, కొలిమి ఛాన్ బాష, రౌనక్, గౌస్ ఖాన్, అన్నా సలీం, జబీవుల్లా, యూత్ అధ్యక్షుడు కొత్తపల్లె ఇంతియాజ్, మాజీ కౌన్సిలర్ ఆనంద రెడ్డి, కో ఆప్షన్ హాజరత్ ఖాదర్ వలీ, రైతు మిత్ర ఖాదర్ బాష, హాజీ, ఇన్నాముల్లా, అసద్, స్టూడెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫైజాన్, జిలాన్, ఖాజా, మౌలీ, రోటరీ హుసేన్, తాజ్, జుల్ ఫక్రుద్దీన్, యూసుఫ్ ఖాన్ , అతీకర్ రెహమాన్, యాసిన్, సమీదుర్, సమిస్టార్, ఫాజిల్, కైఫ్, ఫైజ్, ఫైజాన్ తదితరులు పాల్గొన్నారు

## తిరుపతి ఎంపీని కలిసిన ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంక బాబు



**వెంకటగిరి- సూర్య వాస్తవం:** తిరుపతి పార్లమెంటు సభ్యులు మద్దిల గురుమూర్తిని వెంకటగిరి నియోజవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంకయ్యబాబు ( అభిరామ్ ) తిరుపతిలో శనివారం ఎంపీ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో దళితుల సమస్యలు, భూ సమస్యలు పరిష్కారంలో అధికారులు సరిగా వ్యవహరించడం లేదని సమస్య పరిష్కారాల కోసం అధికారులు కాళ్లు చుట్టు తిరిగే పరిస్థితి ఉందని, కొందరి అధికారులు తీరుపై ఎంపీకి ఫిర్యాదు చేసినట్లు అభిరామ్ తెలియజేశారు. స్పందించిన ఎంపీ ప్రజల సమస్యల పరిష్కారంలో రాజకీయాలు, వివక్షత చూపడం సరికాదని కొందరి అధికారులతో ఎంపీ మాట్లాడినట్లు తెలిసింది. ఎంపీ ని కలిసిన వారిలో డక్కిలి మండలం చెందిన డక్కిలి మురళి రెడ్డి, చిట్టేటి. రాజా ఉన్నారు.

## శనిగల గోదామును పరిశీలించిన రఘురాం రెడ్డి




లింగాల - సూర్య వాస్తవం: లింగాల మండలంలో రైతులు నుండి కొనుగోలు చేస్తున్న శనిగల గోదామును శనివారం (డిసిఎంఎస్) ప్రొక్యూరిటీ మెంట్ ఇంచార్జ్ రఘురాం రెడ్డి, మేనేజర్ ఖాదరవల్లి, సూపర్వైజర్ నారాయణరెడ్డి లు పరిశీలించి, గోదాం ఇన్చార్జ్ సారెడ్డి గంగారెడ్డి ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు తెచ్చిన శనిగల నాణ్యతను వారు పరిశీలించారు. శనిగలు తూకాలు వేసే విధానాన్ని పరిశీలించారు. శనగల మూటలకు ట్యాగులు సక్రమంగా వేస్తున్నారా లేదా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల పండించిన శనిగలపంటకు ప్రభుత్వం 5875 రూపాయలు గిట్టుబాటు ధరను కల్పించిందన్నారు. రైతులు ఎవరు దళారులకు శనగలు వేసి మోసపోవద్దన్నారు. దళారులు 5000, 5200 రూపాయలతో కొనుగోలు చేస్తున్నారన్నారు. వారికి ఎవరికీ ఇవ్వకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన గోదాములకు రైతులు పండించిన శనగలను చేర్చాలన్నారు. మీరు వేసిన శనగలకు 15 రోజుల లోపల డబ్బులు మీ ఖాతాలో జమ అవడం జరుగుతుందన్నారు.

## ఉచిత మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి


**లింగాల- సూర్య వాస్తవం:** మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఒకటో తేదీ నిర్వహిస్తున్న ఉచిత మెడికల్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ యశ్వంత్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగాల మండలం వెలిదండ్ల గ్రామంలో జడ్పీహెచ్ ఎస్ స్కూల్ నందు నిర్వహించే ఈ క్యాంపులో నియోజకవర్గ ప్రజలు ప్రతి ఒక్కరు పాల్గొనవచ్చు అన్నారు. మెడికల్ క్యాంపులో కిడ్నీ వాపు, కిడ్నీ ఫెయిల్యూర్, కిడ్నీలో రాళ్లు, కిడ్నీ ఇన్ఫెక్షన్, ఉచిత డయాలసిస్, పిల్లలకు సంబంధించిన కిడ్నీ సమస్యలు అన్ని రకాల ఆపరేషన్లు ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ కింద చేయబడునున్నారు. అన్ని రకముల పాయిజన్ కేసులు, బీపీ షుగర్, లివర్కు సంబంధించిన వ్యాధులు ,ఊపిరితిత్తులు, జలుబు, ఆయాసం, ఆస్తమా ,రక్తహీనత, మూర్ఛ వ్యాధి, లాంటి సమస్యలు కూడా ఉచితంగా చూడబడునున్నారు. వివరాల కోసం 8522003004,9441997008 నంబర్లను సంప్రదించాలన్నారు.

## ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి రిటైర్మెంట్ తప్పనిసరి

**- పదవీవిరమణ చేసిన పెద్దిరెడ్డి భయ్యారెడ్డిని**
**- నేటి ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకోవాలి**
**- ఎస్టియు అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు అంకం శివారెడ్డి**



**రాయచోటి-సూర్య వాస్తవం:** విధి నిర్వహణలో రాజీపడకుండా విద్యార్థుల భవిష్యత్తు కోసం విశేష కృషి చేసిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు పెద్దిరెడ్డి భయ్యారెడ్డిని ఆదర్శంగా తీసుకుంటూ నేటి ఉపాధ్యాయులు ముందుకు సాగాలని ఎస్ టి యు అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు అంకం శివారెడ్డి అన్నారు. మండల కేంద్రం గాలివీడు లోని పీఎం శ్రీ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం పెద్దిరెడ్డి భయ్యా రెడ్డి పదవీ విరమణ చేసిన సందర్భంగా జరిగిన సన్మాన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సర్వసాధారణ మని 30-40 ఏళ్లు సుదీర్ఘమైన సేవలను అందించి, పాఠశాలలో ఎంతోమంది పిల్లలను ఉత్తమ విద్యార్థినీ, విద్యార్థులు గా తీర్చిదిద్దిన ఉపాధ్యాయుడు భయ్యారెడ్డి అని ఆయన చెప్పారు. ఒక మంచి గొప్ప ఉపాధ్యాయుడు పదవి విరమణ చేయడం చాలా బాధాకరమని ఆయన చెప్పారు. పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుని సేవలను గుర్తించి ఈ సన్మాన సభ నిర్వహించడం వారి ఉద్యోగ చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. ఈ రాష్ట్రంలో పేద పిల్లలకు చదువు నేర్పిస్తే పేదరికాన్నితరిమికొట్టవచ్చని నమ్మేఉత్తమఉపాధ్యాయుడు భయ్యారెడ్డి అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా శివారెడ్డి భయ్యా రెడ్డికి శాలువా కప్పి, పూలమాలవేసి ఘనంగా సన్మానించి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు నాయకులు రామకృష్ణారెడ్డి, జిట్టానాగరాజు, కృష్ణారెడ్డి, అమర్నాథ్, రావూరి శివశంకర్, రమణారెడ్డి, సుజాత, రామాంజులమ్మ, సిసిందర్ రెడ్డి, సుబ్బరాయుడు, గాండ్లపల్లి హెచ్ఎం విజయభాస్కర్ రెడ్డి, మహేశ్వరయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాఫర్ హుస్సేన్, రవీంద్ర, మధు మరికొంతమంది ఉపాధ్యాయులు పాల్గొని పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు.



## ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల హక్కులపై విస్తృత అవగాహన సదస్సు

**గుత్తి -సూర్య వాస్తవం:** గుత్తి మండలం కొత్తపేట గ్రా మంలో శనివారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పౌరుల రా జ్యాంగబద్ధ హక్కులు, ఎస్సీ, ఎస్టీ మరియు మైనారిటీల హ క్కులపై విస్తృత అవగా హన సదస్సు ఘనంగా నిర్వహించ బడింది. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి, ఉప తహసీల్దార్, విద్యాశాఖ అధికారులు, బాలల అభివృద్ధి శాఖ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు, గ్రామ సర్పంచ్ త దితరులు పాల్గొన్నారు. సద స్సులో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ నెంబర్ హరి ప్రఓసాద్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ సేవ లను స్మరించుకున్నారు. రా జ్యాంగంలో పొందుపరిచిన సమానత్వం, సామాజిక న్యాయం, హక్కుల పరిరక్షణ అం శాలను వివరించారు. ప్రత్యే కంగా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 17 గురించి వివరించి, అంటరానితనాన్ని పూర్తిగా రద్దు చేస్తూ ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన గొప్ప నిబంధనగా పేర్కొన్నా రు. అలాగే పిల్లలకు (ఆర్. టి. ఈ. యాక్ట్, 2009) ప్రకారం ఉ చిత విద్య హక్కుగా. కల్పించ బడిన విషయాన్ని వివరించా రు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి విద్య అత్యంత కీలకమని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలపై జరిగే అన్యాయాలు, దాడులు, వివక్షలను అరికట్టేందుకు అమలులో ఉన్న (అట్రా సిటీ యాక్ట్ )1989 గురించి సమగ్రంగా వివరిస్తూ, ఈ చ ట్టం ద్వారా బాధితులకు రక్ష ణ, న్యాయం, పరిహారం అందిం చబడుతుందని స్పష్టం చేశా రు. ప్రభుత్వ శాఖలు తమ త మ పరిధిలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పిం చాయి. ప్రతి శాఖ అధికారి తమ శాఖకు సంబంధించిన చట్టపరమైన నిబంధనలు, ప్రజలు పొందవలసిన ప్రయోజనాలు, దరఖాస్తు విధానం వంటి అంశాలను క్లారిటీగా వివరించారు. కుల, మత, వర్గ భేదాలు లేకుండా పరస్పర గౌరవంతో జీవించడం ద్వారా సమానత్వ సమాజాన్ని నిర్మించాల్సిన అవసరాన్ని అధికారులు పునరుద్ఘాటించారు. ఈ సదస్సు ద్వారా ప్రజల్లో రాజ్యాంగ హక్కులపై చైతన్యం పెంపొందించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు.

## మార్చి 3న సంపూర్ణ చంద్రగ్రహణం

**- పంచాంగ పురోహితులు రాంకుమార్ శర్మ**




**పులివెందుల - సూర్య వాస్తవం:** మార్చి మూడవ తేదీ మంగళవారం సంపూర్ణ చంద్రగ్రహణం ఏర్పడుతుందని పంచాంగ పురోహితులు రాంకుమార్ శర్మ పేర్కొన్నారు. శనివారం చంద్రగ్రహణానికి సంబంధించిన వివరాలను తెలియజేస్తూ మూడవ తేదీ ఏర్పడే సంపూర్ణ చంద్రగ్రహణం రాయలసీమ ప్రాంతంలో గ్రహణ స్పర్శ కాలం మధ్యాహ్నం మూడు గంటల 21 నిమిషాలకు ప్రారంభమై, మోక్షకాలం సాయంత్రం 6:46 వరకు ఉంటుందని అయితే మధ్యాహ్నం 3 గంటల 21 నిమిషాల నుండి ప్రారంభమైన సూర్యాస్తమయం సాయంత్రం 61 నిమిషాల తదుపరి చంద్రోదయం కావున గ్రహణం కేవలం 38 నిమిషాలు మాత్రమే ఉంటుందని చంద్రబింబ దర్శనం 59 నిమిషాలు అయినప్పటికీ ఉదయం 10 గంటల లోపు భోజనాలు ఆచరించాలని మరియు దేవస్థానములు ఉదయము పూజ అనంతరం మూసివేసి రాత్రి 7 గంటల తదనంతరం లేదా బుధవారం ఉదయం దేవాలయ శుద్ధి మూలమూర్తి అభిషేకాలు నిర్వహించగలరని, ఈ గ్రహణం వలన ఏ నక్షత్రము ఏ రాశి వారికి ఇబ్బంది లేదని ప్రసారమాధ్యమాలలో వస్తున్నటువంటి అబ్బోలు నమ్మరాదని గర్భవతులు మధ్యాహ్న 3:00 నుండి రాత్రి 7 గంటల వరకు తగు జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు.

## ఘనంగా నంబూరి హరినాథ్ చౌదరి, రాధా కుమార్తె నిశ్చితార్థం

**ముఖ్య అతిధులుగా హాజరైన రాప్తాడు మండల టిడిపి నాయకులు**

**అనంతపురం - సూర్య వాస్తవం :** వాప్తాడు మండలం టిడిపి నాయకులు సోమరా రామకృష్ణ ( ఆర్. కే ) సోదరి నంబూరి రాధా, నంబూరి హరినాథ్ చౌదరి కుమార్తె రిషిత, హేమంత్ నిశ్చితార్థం అనంతపురం పట్టణంలోని స్థానిక మారుతి నగర్ లో ఉన్న సాయిబాబా గుడి కు సంబంధించిన ఫంక్షన్ హాల్లో శనివారం నాడు కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా జరిగింది. రాప్తాడు మండలం టీడీపీ పార్టీ క్లస్టర్ ఇంచార్జి సోమరా నారాయణ స్వామి, అనంతపురం డి సి ఏం ఎస్ చైర్మన్ సోమరా జయచంద్ర నాయుడు, సోమరా మోహన్, ఎస్. రామప్ప, ఎస్. దామోదర, తదితరులు నిశ్చితార్థ వేడుకకు హాజరయ్యారు. కుటుంబసభ్యులు, సన్నిహితులతో పాటు రాజకీయ ప్రముఖులు ఈ నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్నారు.



PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )

# పోలీస్ నిఘా నీడలో అనంతపురం రైల్వే స్టేషన్

## డాగ్ స్క్వాడ్‌తో విస్తృత తనిఖీలు




**అనంతపురం క్రైమ్ – సూర్య వాస్తవం :** జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఆదేశాల మేరకు అనంతపురం రైల్వే స్టేషన్‌లో డాగ్ స్క్వాడ్‌తో విస్తృత తనిఖీలు చేపట్టారు. జిల్లాలోని రైలు మార్గం ద్వారా అక్రమ రవాణాను అరికట్టే చర్యల్లో భాగంగా శనివారం నాడు తెల్లవారుజామున నుంచే తనిఖీలు నిర్వహించారు. ఇతర రాష్ట్రాలు మరియు ఇతర ప్రాంతాల నుండి వచ్చే రైళ్లు, అలాగే అనంతపురం రైల్వే స్టేషన్ మరియు రైల్వే పార్శిల్ కార్యాలయాలలో డాగ్ స్క్వాడ్ సహాయంతో అనంతపురం త్రీటౌన్ పోలీసులు సోదాలు చేపట్టారు. త్రీటౌన్ సి.ఐ. రాజేంద్రనాథ్ యాదవ్ పర్యవేక్షణలో... ఎస్సై శరత్చంద్ర ఆధ్వర్యంలో ఈ తనిఖీలు కొనసాగించారు. డ్రగ్స్ నియంత్రణే లక్ష్యంగా నార్కోటిక్స్ గుర్తించడంలో ప్రత్యేకంగా శిక్షణ పొందిన "టైగర్" జాగిలం సహాయంతో రైళ్లలో, ప్రయాణికుల లగేజీలలో, అనుమానితుల వద్ద క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ఒడిశాలోని భువనేశ్వర్ నుండి బెంగళూరుకు జిల్లా కేంద్రం మీదుగా వెళ్లే ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ సహా పలు రైళ్లలో తనిఖీలు చేశారు. సాధారణ ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పోలీసులు తనిఖీలు కొనసాగించారు. గంజాయి, అక్రమ మద్యం మరియు ఇతర నిషేధిత పదార్థాల రవాణా జరగకుండా లోతైన పరిశీలనలు చేపట్టారు. అనుమానాస్పద వ్యక్తులు మరియు వారి లగేజీలను డాగ్ స్క్వాడ్ సహాయంతో సమగ్రంగా తనిఖీ చేశారు.

### సూళ్లూరుపేట ఆర్డీఓ కార్యాలయంలో

# అవినీతి బండారం బహిర్గతం

- లంచం తీసుకుంటూ ముగ్గురు సిబ్బంది పట్టుబడి అరెస్ట్
- రూ.70 వేల డిమాండ్...
- రూ.40 వేల స్వీకరణ సమయంలో ఏసీబీ మెరుపుదాడి



**సూళ్లూరుపేట –సూర్య వాస్తవం:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలోని ఆర్డీఓ కార్యాలయంలో అవినీతి వ్యవహారం బట్టబయలైంది. ప్రభుత్వ అనుమతుల మంజూరులో భాగంగా లంచం డిమాండ్ చేసి, నగదు స్వీకరిస్తున్న ముగ్గురు సిబ్బందిని ఏసీబీ అధికారులు శనివారం మెరుపుదాడి నిర్వహించి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ ఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది. వరదయ్యపాలెం మండలం సొంతవేలూరు గ్రామానికి చెందిన హరినాథ్ అనే రైతు తన పూర్వీకుల భూమిని విక్రయించేందుకు అవసరమైన అనుమతుల కోసం సూళ్లూరుపేట ఆర్డీఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. ఫైల్‌ను ముందుకు జరిపేందుకు కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది రూ.70 వేల లంచం డిమాండ్ చేసినట్లు బాధితుడు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు. అంత మొత్తం ఇవ్వలేనని చెప్పడంతో చర్చల అనంతరం రూ.40 వేలకే ఒప్పందం కుదిరినట్లు సమాచారం. ఏసీబీ అధికారుల సూచనల మేరకు హరినాథ్ శనివారం కార్యాలయానికి వెళ్లి రూ.40 వేల నగదు అందజేస్తుండగా, ముందస్తు పథకం ప్రకారం అక్కడే పర్యవేక్షణలో ఉన్న అధికారులు దాడి చేసి సీనియర్ అసిస్టెంట్ సిరాజ్, జూనియర్ అసిస్టెంట్ (సీసీ) హేమంత్, మెకానిక్ వెంకటసుబ్బయ్యలను పట్టుకున్నారు. వారి వద్ద నుంచి నగదును స్వాధీనం చేసుకున్నారు. అవినీతి నిరోధక చట్టం ప్రకారం ముగ్గురిపై కేసులు నమోదు చేసి, తదుపరి విచారణ కొనసాగిస్తున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. దాడుల సందర్భంగా కార్యాలయంలోని పలు ఫైళ్లను, రికార్డులను కూడా పరిశీలించినట్లు సమాచారం. ఈ వ్యవహారంలో మరెవరైనా ప్రమేయం ఉందా అన్న కోణంలో కూడా విచారణ సాగుతున్నట్లు తెలిసింది. ప్రజలకు అందాల్సిన సేవల కోసం లంచాలు డిమాండ్ చేయడం తీవ్రమైన




నేరమని, ఇలాంటి అవినీతి చర్యలను సహించబోమని అధికారులు స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో లంచం డిమాండ్ చేసిన సందర్భంలో వెంటనే ఏసీబీని సంప్రదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సూళ్లూరుపేట ఆర్డీఓ కార్యాలయంలో జరిగిన ఈ ఘటన ప్రభుత్వ యంత్రాంగంలో పారదర్శకతపై మళ్లీ చర్చకు దారితీసింది. స్థానికంగా ఈ దాడి కలకలం రేపగా, బాధిత రైతు ధైర్యంగా ముందుకు రావడం పట్ల పలువురు ప్రశంసలు వ్యక్తం చేస్తున్నారు.

# అంతర్ రాష్ట్ర చోరీల ముఠా అరెస్ట్

- పెళ్లకూరు పోలీసుల మెరుపు చర్య
- రూ.14.34 లక్షల విలువైన బంగారు ఆభరణాలు స్వాధీనం - సీఐ
- ఆలయాలు, నివాస గృహాలపై వరుస చోరీలు వెలుగులోకి



**పెళ్లకూరు –సూర్య వాస్తవం:** తిరుపతి జిల్లా పెళ్లకూరు మండల పరిధిలో అంతర్ రాష్ట్ర దొంగల దుశ్చర్యలకు పోలీసులు గట్టి చెక్ పెట్టారు. తమిళనాడు రాష్ట్రానికి చెందిన గనిమా భాష, సాయికుమార్ అనే ఇద్దరు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి సుమారు రూ.14,34,400 విలువైన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు నాయుడుపేట రూరల్ సీఐ సంగమేశ్వరరావు విలేకరులతో మాట్లాడుతూ తెలిపారు. ప్రాంతంలో జరుగుతున్న వరుస దొంగతనాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసిన పోలీసులు సాంకేతిక ఆధారాలు, రహస్య సమాచారాన్ని సమన్వయం చేసుకుని నిందితులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో భాగంగా, వీరు ఆంధ్రప్రదేశ్-–తమిళనాడు రాష్ట్రాల మధ్య సంచరిస్తూ ఆలయాలు, నివాస గృహాలను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడుతున్నట్లు వెల్లడైంది. గత నెల 27వ తేదీన అర్ధరాత్రి వేళ కానూరు రాజుపాలెం గ్రామంలోని అమ్మవారి ఆలయంలోకి చొరబడి తాళిబొట్టు కుచ్చులు అపహరించినట్లు పోలీసులు తెలిపారు. అదేవిధంగా కప్పగుంట కండ్రిగ గ్రామంలో నిద్రిస్తున్న కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని ఇంట్లోకి ప్రవేశించి బీరువాలోని బంగారు బుట్టకమ్మలు, ఉంగరం, వెండి వస్తువులు దొంగిలించినట్లు వివరించారు. ఇంకా రాజగోపాలపురం నాలుగో వీధిలోని ఒక నివాసంలోకి చొరబడి నల్లపూసల దండ, బంగారు ఉంగరాలను అపహరించినట్లు దర్యాప్తులో తేలిందన్నారు. ఈ ఘటనలన్నింటికి సంబంధించిన ఆభరణాలను స్వాధీనం చేసుకుని నిందితులను కోర్టులో హాజరుపరుస్తున్నట్లు సీఐ తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే ఇటువంటి సంఘటనలపై పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారని, దొంగతనాల నియంత్రణలో రాజీ పడబోమని స్పష్టం చేశారు. అనుమానాస్పద వ్యక్తుల సంచారంపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఈ ఆపరేషన్‌లో పెళ్లకూరు ఎస్సై ఆదిలక్ష్మి మరియు పోలీసు సిబ్బంది కీలక పాత్ర పోషించినట్లు అధికారులు పేర్కొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌పై పోలీసుల కఠిన చర్యలు

- 17 మందికి రూ.1.70 లక్షల జరిమానా
- పునరావృతమైతే జైలు శిక్ష హెచ్చరిక

**నాయుడుపేట –సూర్య వాస్తవం:** రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పోలీసులు చేపడుతున్న డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో నాయుడుపేట పోలీస్ సర్కిల్ పరిధిలోని మూడు మండలాల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన 17 మంది డ్రైవర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, నాయుడుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో 11 మంది, పెళ్లకూరు మండలంలో 4 మంది, ఓజిలి మండలంలో 2 మంది చొప్పున మొత్తం 17 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుబడ్డారు. వీరిని అరెస్టు చేసి నాయుడుపేట జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టులో హాజరుపరిచినట్లు పోలీసులు వెల్లడించారు. కేసులను విచారించిన న్యాయమూర్తి మీనాక్షి సుందరి ప్రతి ఒక్కరికి రూ.10,000 చొప్పున మొత్తం రూ.1,70,000 జరిమానా విధించినట్లు తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి చర్యలు సమాజానికి ప్రమాదకరమని, రెండోసారి ఇదే తప్పు చేస్తే కఠిన శిక్షలు, జైలు శిక్ష కూడా విధించబడుతుందని న్యాయమూర్తి హెచ్చరించినట్లు సమాచారం. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని పోలీసులు సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు మరింతగా కొనసాగుతాయని తెలిపారు.

# ఆలయ విగ్రహ ప్రతిష్టకు సహకరించిన అందరికి ధన్యవాదాలు



- ఆలయ కమిటీ ఛైర్మన్ మారం శ్రీకాంత్ రెడ్డి



**వేంపల్లె –సూర్య వాస్తవం:** శ్రీ నందీశ్వర ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలని ఆలయ కమిటీ ఛైర్మన్ మారం శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. 5 రోజుల పాటు ఆలయంలో చేపట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం సంతోషకరమని చెప్పారు. గ్రామస్తుల సహకారంతో శ్రీ నందీశ్వర ఆలయం నిర్మాణం చేపట్టడం జరిగిందని చెప్పారు. ఆలయ నిర్మాణానికి మొదటిగా రూ. 35 లక్షలతో నిర్మించాలని అనుకున్నట్లు చెప్పారు. అయితే అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి లను కలిసి ఆలయానికి సహకరం చేయాలని కోరగా సిజీఎఫ్ గ్రాంట్ రూ. 1.80 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. మిగతా డబ్బులు దాతల ఆర్థిక సహకారం ఆలయం నిర్మాణం రూ. 6 కోట్లుతో నిర్మించడం జరిగిందని చెప్పారు. దాతల ఆర్థిక సహకారంతో నందీశ్వర ఆలయం నిర్మించడం జరిగింది. అంగరంగ వైభవంగా వేడుకలు చేపట్టడం జరిగిందని చెప్పారు. పోలీసుల సహకారంతో వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సహకరించడం జరిగిందని చెప్పారు. పోలీసులకు, విద్యుత్ అధికారులకు, వైద్యం, జర్నలిస్టులు, అయా శాఖల అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. 5 రోజుల పాటు జరిగిన వేడుకలకు 2 లక్షల మంది హాజరు అయ్యారని వారందరికి సేవా కార్యక్రమాలు చేపట్టిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.

# వైభవంగా జరిగిన నిశ్చితార్థ వేడుక

- ముఖ్య అతిధులుగా పాల్గొన్న ఆర్. కే మిత్ర బృందం

**అనంతపురం – సూర్య వాస్తవం :** అనంతపురం పట్టణంలోని స్టానిక సాయి బాబా గుడి ఫంక్షన్ హాల్లో శనివారం నాడు జరిగిన నంబూరి రిషిత మరియు హేమంత్ నిశ్చితార్థ వేడుక వైభవంగా నిర్వహించబడింది. ఈ శుభకార్యానికి టీడీపీ నాయకులు రామకృష్ణ మిత్రులు శివ, శేఖర్, భాస్కర్, జయకుమార్, శ్రీ రామ్, సులేమాన్ తదితరులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రిషిత మరియు హేమంత్ వివాహ నిశ్చయ తాంబూలాల కార్యక్రమం ఇరు కుటుంబాల పెద్దలు, బంధుమిత్రుల సమక్షంలో శాస్త్రోక్తంగా జరిగింది. ఈ సందర్భంగా ఆర్. కే మిత్రులు నూతన వధూవరులను ప్రత్యేకంగా అభినందించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. వివాహ బంధంతో ఒక్కటి కాబోతున్న ఈ జంట జీవితాంతం సుఖసంతోషాలతో, అన్యోన్యంగా ఉండాలని వారు ఆకాంక్షించారు.



# ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ

- ప్రతి ఇంటికీ వెళ్లి లబ్ధిదారులతో ముఖాముఖి
- సమస్యల పరిష్కారానికి హామీ

**దొరవారిసత్రం – సూర్య వాస్తవం :** సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే లిడాక్టర్ నెలవల విజయశ్రీలి శనివారం దొరవారిసత్రం మండలం ఏకొల్లు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లను పంపిణీ చేశారు. గ్రామంలో ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమంలో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ప్రభుత్వం అందిస్తున్న పింఛన్లను ఎమ్మెల్యే స్వయంగా ఇంటింటికి వెళ్లి అందజేశారు. ప్రతి లబ్ధిదారునితో ఆప్యాయంగా మాట్లాడిన ఎమ్మెల్యే వారి కుటుంబ పరిస్థితులను, ఆరోగ్య స్థితిని తెలుసుకుని ధైర్యం చెప్పారు. గ్రామంలో తాగునీటి కొరత, డ్రైనేజీ కాలవల ఏర్పాటు, రహదారి సమస్యలు వంటి మౌలిక వసతుల అంశాలను స్థానికులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో సమన్వయం చేసి చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రజా సేవలో భాగంగా పింఛన్లను నేరుగా లబ్ధిదారుల వద్దకు చేరవేయడం ప్రభుత్వ లక్ష్యమని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి కొనసాగుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి కోసం ప్రజలు సూచనలు ఇవ్వాలని, ప్రభుత్వం ప్రజలతో కలిసి ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అంగరంగ వైభవంగా యం.వి. ఫౌండేషన్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





**డోన్- సూర్య వాస్తవం:** డోన్ పట్టణం మార్కెట్ యాడ్ ముందు వున్నా హోసన్నా హాల్ లో చదువుల తల్లి శాంతసి న్హా స్ఫూర్తిదాయక సందేశంకు 300 మంది ఉపాధ్యాయులు, విద్యార్థుల పాల్గొనడం జరిగిం ది.ఈ రోజు నిర్వహించిన వి ద్యా సదస్సుకు ముఖ్య అతి థిగా పద్మశ్రీ, రామన్ మెగసేసే అవార్డు గ్రహీత,జాతీయ బాల ల హక్కుల పరిరక్షణ కమిషన్ మాజీ చైర్పర్సన్ శ్రీమతి శాంత సిన్హా విచ్చేసి కార్యక్రమాన్ని శో భాయమానం చేశారు.సుమా రు 300 మంది ఉపాధ్యాయు లు మరియు విద్యార్థులు పా ల్గొన్నారు.పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి సమావేశానికి సభ అధ్యక్షులు అరు ణ కుమారి ఎస్ విజయభాస్క ర్ ద్వారాజరిగింది.ఈ సమావే శంలో శాంతసిన్హా మాట్లాడు తూ బాలల హక్కులు,సమా న విద్యావకాశాలు,బాల కార్మి క నిర్మూలన వంటి అంశాలపై స్ఫూర్తిదాయక ఉపన్యాసం అందించారు.విద్య ప్రతి బాలు డి హక్కు అని,సమాజంలో మార్పు తీసుకురావాలంటే ఉపాధ్యాయుల పాత్ర అత్యం త కీలకమని ఆమె పేర్కొన్నా రు.ప్రతి విద్యార్థి తన స్వప్నా లను నెరవేర్చుకునేలా విద్యా వ్యవస్థ బలోపేతం కావాలని ఆమె ఆకాంక్షించారు.యం వి ఫౌండేషన్ నేషనల్ కోఆర్డినేట ర్ వెంకటరెడ్డి ఎం వి ఫౌండేష న్ రాష్ట్ర కోఆర్డినేటర్ జె.భాస్కర్ యంవి ఫౌండేషన్ హరిహార రెడ్డి,లక్ష్మీనారాయణ,మాధవ కృష్ణ,రంగనాథ్,పూర్వపు ఉ పాధ్యాయులు,ఉపాధ్యాయు లు కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు,విద్యార్థులు ఆమె సందేశాన్ని ఆస క్తిగా ఆలకించారు.చివరగా నిర్వాహకులు శాంతసిన్హాని సన్మానించి కృతజ్ఞతలు తెలి పారు.

## ఏపీ ఎన్జీవోస్ మహిళా విభాగం ఉమెన్స్ వింగ్ నూతన కార్యవర్గం ఏర్పాటు




**పులివెందుల - సూర్య వాస్తవం :** ఏపీ ఎన్జీవోస్ పులివెందుల అసోసియేషన్ యూనియన్ కి సంబంధించి ఏపీ ఎన్జీవోస్ మహిళా విభాగము ఉమెన్స్ వింగ్ నూతన కార్యవర్గము ఏపీ ఎన్ జి ఓస్ అధ్యక్షులు గజ్జల జగన్నాధం రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడమైనది. ఇందులో చైర్మన్ - ఆర్ అనసూయ దేవి మెడికల్ డిపార్ట్మెంట్
కో చైర్మన్- కే రేష్మాంజి ఇరిగేషన్ డిపార్ట్మెంట్
కో చైర్మన్ - ఏ అరుణ కుమారి వెటర్నరీ డిపార్ట్మెంట్
కో చైర్మన్- లక్ష్మీ తాయారమ్మ జి ఎస్ డబ్ల్యూ ఎస్ డిపార్ట్మెంట్ కన్వీనర్- విజయ జ్యోతి పంచాయతీ రాజ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ -కే సుభాషిని ,మెడికల్ డిపార్ట్మెంట్
కో కన్వీనర్- పి లక్ష్మి జి ఎస్ డబ్ల్యూ ఎస్
కో కన్వీనర్- శిరీష మెడికల్
కో కన్వీనర్- పి దీప జి ఎస్ డబ్ల్యూ ఎస్
ట్రెజరర్ -టీ మౌనిక కుమారి వెటర్నరీ డిపార్ట్మెంట్
పబ్లిసిటీ సెక్రటరీ - చిలుకూరమ్మ ఇరిగేషన్ డిపార్ట్మెంట్
ఈ కార్యక్రమానికి పులివెందుల ఏపీ ఎల్ జి జి ఓస్ , సభ్యులు అందరు హాజరు కావడం జరిగినది. ఈ కార్యక్రమానికి ఎన్నికైన మరియు హాజరు అయినా సభ్యులు అందరికి అధ్యక్షులు జగన్నాధం కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది.

## వైసీపీ కార్యకర్తలను పరామర్శించిన నైరుతి రెడ్డి

**పామిడి -సూర్యవాస్తవం :** పామిడి పట్టణం నందు అనారోగ్యంతో బాధపడుతున్న ఉన్న వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాజీ ఎంపీపీ డాక్టర్ మస్తానయ్య ని వారి గృహానికి వెళ్ళి పరామర్శించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్న వైఎస్ఆర్సీపీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు వై.నైరుతి రెడ్డి ,పామిడి టౌన్ కన్వీనర్ నాగూర్ ఈశ్వర్ రెడ్డి,మండలం వైసీపీ నాయకులు, సర్పంచులు చంద్ర శేఖర్ రెడ్డి, శివ యాదవ్,రామ్మోహన్ రెడ్డి, తలరీ నరసింహ,సీనియర్ నాయకులు పార్వతీష్ రెడ్డి,విద్యా సాగర్ రెడ్డి, ఎంహెచ్ అనిల్ కుమార్ రెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి పామిడి సూరి,విబుది కాశీమ్, ఓబులాపురం ఓబులేసు, మాజీ వార్డ్ కౌన్సిలర్ సుధాకర్, మహేష్ రెడ్డి, పరమేష్ రెడ్డి,వెంకట గుప్త,మనోహర్ రెడ్డి, హరి మారాజు,బోర్ వెల్ నగేష్ వరుణ్ కుమార్ రెడ్డి, సాయి, శైలు, రాజు, ఉదయ్, వెంకటేష్,వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,



# విలువలకు ప్రతిరూపం డీఈఈ రవీంద్ర

### ఆత్మీయ వీడ్కోలు సభలో ఈఈలు ప్రభాకర్ రెడ్డి, మల్లికార్జునమూర్తి




**అనంతపురం-సూర్య వాస్తవం:** ఒకవైపు విధి నిర్వహణలో నీతి, నిజాయతీ, నిబద్ధతతో పని చేస్తూ, మరోవైపు మానవతా విలువలను పాటిస్తూ వచ్చిన అనంతపురం క్వాలిటీ కంట్రోల్ సబ్ డివిజన్-2 డీఈఈ వి.రవీంద్రకుమార్ శేష జీవితం హాయిగా, ఆనందంగా సాగి పరిపూర్ణం కావాలని పంచాయతీరాజ్ శాఖ పీఆర్ఐ ధర్మవరం డివిజన్ (అనంతపురం) ఈఈ ప్రభాకర్ రెడ్డి, క్వాలిటీ కంట్రోల్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఈఈ) మల్లికార్జునమూర్తి ఆకాంక్షించారు. డీఈఈ రవీంద్ర శనివారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా అనంతపురంలోని జిల్లా పరిషత్ క్యాంపస్ గల డీపీఆర్సీ భవన్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశానికి ఈఈలు ముఖ్య అతిథులుగా హాజరై తమ సందేశాన్నిచ్చారు. డీఈఈ రవీంద్ర తన నలభై రెండేళ్ల ఉద్యోగ జీవితంలో ఒక్క చిన్న రిమార్క్ కూడా లేకుండా పని చేశారని కొనియాడారు. ఏ హోదాలో పని చేసినా.. ఎక్కడ పని చేసినా సమర్థవంతంగా పని చేసి, ఆయా ప్రాంత అధికారులు, ప్రజల మన్ననలు పొందారని గుర్తు చేశారు. అటు ఉన్నతాధికారులతో, ఇటు తన కింది స్థాయి ఉద్యోగులతో సుహృద్భావ వాతావరణంలో పని చేశారని వివరించారు. పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగులందరికీ రవీంద్ర జీవితం ఆదర్శమని వెల్లడించారు. ఆయన అడుగుజాడల్లో నడిచేందుకు ఉద్యోగులందరూ ప్రయత్నించాలని సూచించారు. తన పరిధిలో ఏ ఒక్క పనీ పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేసి స్ఫూర్తిదాయక సేవలందించారని ప్రశంసించారు. డీఈఈలు లోకన్న, జింకల కృష్ణజ్యోతి, కె. లక్ష్మీనారాయణ, గోపాల్ యక్, ఎస్ఈ కార్యాలయ పీఏ రాజేంద్రప్రసాద్, పీఐయూ ఈఈ శ్రీరాములు, ఏఈఈలు క .శేషయ్య, భాస్కర్, ఓబులదాస్, సంగీత, తమ ప్రసంగాల్లో డీఈఈ రవీంద్రకుమార్ సేవలను సభకు వివరించారు. ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేశారు. ఆయనతో కలసి పని చేసిన రోజులను గోల్డెన్ డేస్గా వారు అభివర్ణించారు. అది తమ అదృష్టంగా భావిస్తున్నామని వివరించారు. అనంతరం డీఈఈ రవీంద్రకుమార్ దంపతులను పూలమాలల, శాలువలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలకు చెందిన పంచాయతీరాజ్, అనుబంధ విభాగాల ఉద్యోగులందరూ భారీగా తరలివచ్చారు.

# ఘనంగా పదవీ విరమణ శుభాకాంక్షలు




**వేంపల్లె -సూర్య వాస్తవం:** స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల భౌతిక శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ బాల నారాయణ, రికార్డ్ అసిస్టెంట్ సుబ్బా రెడ్డిల పదవీ విరమణ కార్యక్రమం కళాశాలలో ఘనంగా ముగిసింది. మొదట జరిగిన డాక్టర్ బాల నారాయణ కార్యక్రమం కళాశాల స్టాఫ్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యవక్తలుగా కళాశాల ప్రిన్సిపల్ నాగేంద్ర , రిటైర్డ్ ప్రిన్సిపల్ మరియు రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఉన్నత విద్యాశాఖ డాక్టర్ రవీంద్ర, కోటిరెడ్డి మహిళా కళాశాల ప్రిన్సిపల్ షేక్ సలీం భాష మరియు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల పులివెందు ల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసులు ముఖ్యవక్తలుగా పాల్గొన్నారు .మొదటగా రీజినల్ జాయింట్ డైరెక్టర్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ బాల నారాయణ సర్వీసులు అనేక సేవా కార్యక్రమాలను చేపట్టడంతో పాటు ఏ కళాశాలలో పనిచేసిన ఆ కళాశాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. కళాశాల ప్రిన్సిపల్ నాగేంద్ర మాట్లాడుతూ డాక్టర్ బాల నారాయణ తన నాలుగు సంవత్సరాల పాలనాకాలంలో వై ఎస్ ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు స్థానిక నాయకులతోపాటు చేసిన కృషిని కొనియాడారు .కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ షేక్ సలీం భాష మాట్లాడుతూ బాల నారాయణ లాంటి సేవాభావం కలిగినటువంటి అధ్యాపకులు అరుదుగా ఉంటారని ఆయన ఎక్కడ పని చేసినా ఆ కళాశాల పరిపాలనలో తన చేయూత ఉంటుందని చెప్పారు .ప్రభుత్వ మహిళా కళాశాల పులివెందుల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ బాల నారాయణ లాంటి అధ్యాపకులు లతో పని చేయడం ఏ ప్రిన్సిపల్ అయినా సులువుగా ఉంటుందని కష్టపడే స్వభావి అని కొనియాడారు. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సతీష్ ,అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ బాలకొండ గంగాధర , కళాశాల అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ సుధాకర్ మరియు కోశాధికారి డాక్టర్ మల్లేశ్వరమ్మ, ,ప్లేస్మెంట్ ఆఫీసర్ అరవింద్, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆఫీసర్ డాక్టర్ నాగలక్ష్మి దేవి, గ్రంథాలయ శాఖ అధిపతి డాక్టర్ మాధవరావు, వృక్షశాస్త్ర విభాగాదిపతి శ్రీకాంత్ రెడ్డి, అధ్యాపకులు కిరణ్మయి, శఫివుద్ధి,రామ కృష్ణ ,రాజా రెడ్డి ,అధ్యాపక బృందం అధ్యాపకేతర బృందం తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా లక్ష్మీ నరసింహ ఈరన్న స్వామి పాలకమండలి ప్రమాణ స్వీకారం

**ఆదోని - సూర్య వాస్తవం :** కర్నూలు జిల్లా కౌతాళం మండలం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఉరుకుంద గ్రామంలో వెలసిన లక్ష్మీనరసింహా ఈరన్న స్వామి దేవాలయం పాలకమండలి బోర్డు చైర్మన్,గా ప్రమాణ స్వీకారం చేసిన టీజీ.పాండురంగ శెట్టి, పాలక మండల సభ్యులు, ఆదోని నియోజకవర్గం నుంచి ఎం.రంగస్వామి మరియు, ఆలూరు నియోజకవర్గం నుంచి జీకే.సుధాకర్, ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ రాఘవేందర్ రెడ్డి, కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప పాల్గొన్నారు. ఆదోని నియోజకవర్గం నుంచి రాష్ట్ర టిడిపి బీసీ కురవ సాధికారిక కమిటీ డైరెక్టర్ చాగి.మల్లికార్జున రెడ్డి, ఆదోని మండలం టిడిపి మండల అధ్యక్షులు కె శివప్ప, సకరే. మారుతి రావు, మరియు కూటమి నాయకులు కార్యకర్తలు భారీఎత్తున పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమం ఉద్దేశించి చాగి.మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం మాదిరిగా హిందూ మత హిందూ మతస్థుల మనోభావంతో దేవస్థానాలను దేవస్థానం భూములను నిర్వీర్యం చేస్తూ హిందువుల మనోభావాలతో ఆడుకోవడం చూసాము. ప్రభుత్వం మాదిరిగా కాకుండా మన కూటమి ప్రభుత్వంలో ఇప్పుడు ఎన్నికైనటువంటి నూతన పాలకవర్గము దేవస్థాన అభివృద్ధికి, భక్తుల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి పనులు చేసి చూపించాలని, కోరుతూ నూతనంగా ఎన్నికైనటువంటి శ్రీ లక్ష్మీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థాన చైర్మన్, టీజీ. పాండురంగయ్య శెట్టి, పాలకమండలి సభ్యులు ఆదోని పట్టణం ప్రముఖ నాయి బ్రాహ్మణ సమాజానికి చెందిన తెలుగుదేశం పార్టీకి చెందిన రంగ స్వామి, ఆలూరు నియోజకవర్గం కురువ సామాజిక వర్గానికి చెందిన ఎండి హళ్లి సర్పంచ్ జెకె.సుధాకర్ లకు శాలువా పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమానికి కూటమి ముఖ్య నాయకులు బిజెపి రాష్ట్ర హైకోర్టు న్యాయ వాది పురుషోత్తమ రెడ్డి కర్నూలు జిల్లా బిజెపి అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణ, ఆలూరు బిజెపి మండల కన్వీనర్ మల్లికార్జున, కర్నూలు జిల్లా ఉపర,సగర సంగం నాయకులు గోనభాయ్. గోపాల్, కౌతాళం టీడీపీ మండల కన్వీనర్ గోతల దొడ్డి సురేష్ నాయుడు, యువ నాయకులు రాకేష్ రెడ్డి, సకల సాలె మారుతి రావు ఇతర కూటమి నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు

## దోమల రాజ్యంగా... నాయుడుపేట

- మురికి నీరు, పెరుగుతున్న జ్వరాలు -- ప్రజల ఆందోళన
- పట్టణంలో దోమల పెరుగుదల -- తక్షణ చర్యలు అవసరం
- మున్సిపల్ కమిషనర్ పట్టించుకోవడం లేదంటూ ప్రజల విసుగు
-- తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్



**నాయుడుపేట -సూర్య వాస్తవం:** నాయుడుపేట మున్సిపాలిటీలో దోమల విస్తరణ రోజురోజుకీ పెరుగుతూ ఉండగా సమస్యపై మున్సిపల్ కమిషనర్ స్పందించడం లేదని పట్టణ ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ స్థిరమైన చర్యలు కనిపించకపోవడంతో ప్రజలు విసిగిపోయిన పరిస్థితి నెలకొంది. డ్రైనేజీ కాలువలు శుభ్రం చేయకపోవడం వల్ల మురికి నీరు నిల్వ ఉండి దోమలకు పెంపుడు కేంద్రాలుగా మారాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రివేళల్లో దోమల దాడితో చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జ్వరాలు, వైరల్ వ్యాధులు పెరుగుతున్నా అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. శనివారం సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కోట్లాది రూపాయల ఆదాయం ఉన్న మున్సిపాలిటీలో కనీస శానిటేషన్ చర్యలు కూడా సక్రమంగా చేపట్టకపోవడం బాధాకరమన్నారు. ప్రజల ఆరోగ్యం, భద్రత విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు. పట్టణంలో ఫాగింగ్, బ్లీచింగ్ వంటి దోమల నివారణ చర్యలు తక్షణమే చేపట్టాలని, డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. సమస్యను నిర్లక్ష్యం చేస్తే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అదేవిధంగా బిరదవాడ ప్రాంతంలో కోతుల సమస్య కూడా తీవ్రంగా మారిందని, ప్రజల భద్రత కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు మస్తాన్ రెడ్డి, సతీష్, జి. శ్రీనివాసులు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.